కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
సోమవారం 7, ఏప్రిల్ 2025 16 పేజీలు

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే



16లో..



2 లో..

కల్యాణం... కమనీయం..
కడు రమణీయం..

ఇల్లందకుంటకు తరలివచ్చిన భక్తజన సందోహం..
అతిరథమహారథులు..

# అపరఅయోధ్యలో.. అంతా రామమయం..





జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: దక్షిణ భారతదేశంలోని భద్రాద్రి రాములోరి ఆలయానికంటే.. నాటి త్రేతయుగంలోనే వనవాసంలో ఉన్న సీతరామచంద్రస్వామి స్వయంబు క్షేత్రంగా వెలసిన అపర అయోధ్యగా పిలువబడుతున్న కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం సీతరాముల కళ్యాణం.. వేలాదిగా తరలివచ్చిన భక్తజన సందోహం మధ్యన కమనీయం.. కడు రమణీయంగా వేద బ్రాహ్మణులు శేషం రామాచార్యులు, శేషం వంశీధరచార్యులు, డింగరి హరికృష్ణమాచార్యులు, శేషం సీతరామచార్యులు, డింగరి రవీంద్రచార్యుల వేద మంత్రోశ్చరణల మధ్య అభిజిత్ లగ్న ముహుర్తంలో సీతరామచంద్రస్వామి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది.

2 లో..



## తెలంగాణ సొమ్మును దోచుకుని ఢిల్లీకి కప్పం కడుతున్నారు

అవినీతి కాంగ్రెస్ పాలనను అంతం చెయ్యాలి
రబ్బర్ స్టాంప్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రబ్బర్ స్టాంప్ లా మారారని మండిపడ్డారు. సచివాలయం నుండి ఏఐసీసీ ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ మంత్రుల కమిటీతో రివ్యూ చేయడమేందని ప్రశ్నించారు. మంత్రివర్గ విస్తరణ విషయంలో ఏఐసీసీ అధిష్టానానిదే తుది నిర్ణయమని పీసీసీ అధ్యక్షుడు చెప్పడం సిగ్గు చేటన్నారు. "రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరుండాలి? ఎవరు వద్దు? ఎవరికి చోటు కల్పించాలనేది ముఖ్యమంత్రి విచక్షణాధికారం, కానీ ఏఐసీసీ నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించడమేంది..



అధికారుల అలసత్వంతో ప్రభుత్వ భూమి కనుమరుగు కాబోతుందా..?

ఉన్నతాధికారుల చొరవతో ప్రభుత్వ భూమికి రక్షణ

## కంచే చేను మేపిస్తోందా?

భీమారం, ప్రభాతవార్త : కబ్జాలకు కాదేని అనర్హం అన్న విధంగా భీమారం మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి కబ్జాకు గురౌతుంది..? భీమారం నూతన మండలంగా ఏర్పడడంతో ఒక్కసారికి అక్కడి భూములకు రెక్కలచ్చాయి. దీంతో కబ్జాకారుల కన్ను అక్కడి ప్రభుత్వ భూమిపై పడింది. అట్టి భూమిని కబ్జా గురౌతున్నట్లు ఆనవాళ్ళు ఉన్నా రెవెన్యూ అధికారులు అలసత్వం వహించడంతో "కంచె చేను మే(పి)స్తోందా.."?" అన్న అనుమానాలకు తావిస్తుంది.



2 లో..

# అపరఅయోధ్యలో.. అంతా రామమయం..

**మొదటి పేజి తరువాయి..**

ఈ కళ్యాణ మహోత్సవానికి జిల్లాలోనే ఏకైక ఇండోమెంట్ పురాతన దేవాలయంగా వాసికెక్కిన రాములోరి ఆలయ కార్యనిర్వాహణ అధికారి, ఆలయ సేవకుల ఆధ్వర్యంలో ఆకాశమంత చలువ పందిళ్లు వేసి... భూదేవి అంత పీటలపైన సప్తవర్ణాల పుష్పాలతో.. దేదివ్యమానంగా అలంకరించిన కళ్యాణ వేదిక వద్దకు శ్రీరామచంద్రస్వామిని, సీత లక్ష్మణ సమేతుడైన రామచంద్రమూర్తి ఉత్సవ మూర్తులను ఆలయ గర్భగుడి నుండి పల్లకీలో మేళా తాళాలు, మంగళవాయిద్యాల మధ్య ఎదుర్కోళ్ల మంటపానికి తీసుకువచ్చి వేదికపై ఆసిన్నులు చేసారు. ఈసారి కళ్యాణ మహోత్సవానికి అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దంపతులు, పోలీస్ కమీషనర్ గౌస్ అలం, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి దంపతులు, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు సీతారామచంద్రస్వామికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు అత్యంత భక్తిశ్రద్దలతో మేళాతాళాలల మధ్య వేద బ్రాహ్మణులు మంత్రాలు పటిస్తుండగా, వేడుకగా వచ్చి కళ్యాణ వేదికపై వచ్చి సమర్పించారు. ఈ కళ్యాణ తంతుకు అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీ దంపతులు, జిల్లా ఎండోమెంట్ అధికారి అడిషనల్ కమీషనర్ సుప్రియ, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, తహాసిల్దార్లు రమేష్‌బాబు, కనకయ్య, దేవస్థానం ఈవో సుదాకర్,హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్ సమ్మయ్యలు హజరైయ్యారు. కళ్యాణ మహోత్సవ సమయానికి ముందే హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లు ఇల్లందకుంట రాములోరి ఆలయానికి చేరుకుని, గర్భగుడిలో మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణానికి కరీంనగర్ జిల్లాతో పాటు భూపాలపల్లి, హన్మకొండ, పెద్దపల్లి జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హజరుకాగా, హుజురాబాద్ నియోజకవర్గంలోని నలుదిక్కులా నుండి వేల సంఖ్యలో మహిళలు, పిల్లలు, వృద్దులు మాలలు ధరించిన ఆంజనేయస్వాములు తరలివచ్చారు. గతంలో ఏనాడు జరగని విధంగా ఈ సారి ఆశేశంగా తరలివచ్చిన వేలాది మంది సీతరామచంద్రస్వామి భక్తుల ద్వారా బ్రాహ్మణులు కళ్యాణానికి ముందు.. కన్యాధనం చేస్తున్న సమయానికి ముందు భక్తుల నోటితో దైవసంకల్పం వచనాలు చెప్పించడంతో సర్వత్ర రాములోరి భక్తుల్లో ఆనందోత్సవాలు, హర్షధ్వనాలు వ్యక్తం అవుతున్నాయి. రాములోరి వేదిక వద్దకు శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి దంపతులు, కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమీషనర్ గౌస్ అలంలు మంటపం ముందు గద్దెలపై కూర్చున్నారు. మరో వైపు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, బిజెపి పార్టీ శ్రేణులు ఆసిన్నులు అయ్యారు. కొన్నిమార్లు జై శ్రీరాం అన్న నినాదాలతో.. ఇరువర్గాల మధ్య పోటాపోటీగా నినాదాల హోరు కొనసాగింది. సరైన సమయానికి రాములోరి కళ్యాణం, ముత్యాల తలంబ్రాల తంతు ముగియడంతో ఒక్కసారిగా వేదికపైన కలెక్టర్ దంపతులు, ఆర్డీవో అధికారికంగా ఉన్నప్పటికీ జనం తోపుకుంటు వేదికపై వెళ్లినప్పుడు వేదికపైన ఉన్నవారు చాలా ఇబ్బందులకు గురికావల్సి వచ్చింది. ఈ సంఘటనలో పోలీస్ సిబ్బంది, జనాన్ని ఏమి నివారించలేకపోయారు. వేదికపైన ఉన్న పమేలా సత్పతి, ఇతర అధికారులు కిందికి రావడానికి తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారు. ఒక్కసారిగా కళ్యాణ తంతు ముగిసిన తదుపరి భక్తులు బయటకు వెళ్లిపోయారు.

**మహాఅన్నదాన కార్యక్రమం..**

జమ్మికుంట రైస్ మిల్లర్స్, కాటన్ మిల్లర్స్, వ్యాపార, వాణిజ్య వర్గాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు భోజనాలు చేసారు. భోజనాల వద్ద మహిళలు, పిల్లలు తీవ్ర తోపులాటలో ఇబ్బందులకు గురైయ్యారు. ఏదిఎమైనప్పటికీ ఇల్లందకుంట రాములోరి కళ్యాణంతో అంత రామమయంగా అనువనవున రాములోరి మూడు నామాలు ప్రతి ఒక్కరి నుదుటిమీద దర్శనమిచ్చాయి. ఈ రాములోరి కళ్యాణానికి హుజురాబాద్ ఆర్టీసీ డిపో నుండి, పలు ప్రాంతాల నుండి బస్సులు విరివిరిగా నడిపించడం, మహిళలకు ఉచితంగా ప్రయాణం ఉండడంతో, బస్సులలో భక్తులు కిక్కిరిసిపోయారు. రాములోరి మహా కళ్యాణోత్సవానికి ఇల్లందకుంట దేవస్థానం రెనోవేషన్ అధ్యక్షులు ఇంగిలె రామారావు, పాలకవర్గ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, గూడెపు సారంగపాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, తక్కల్లపల్లి సత్యనారయణరావు, పింగిలి రమేష్ లతో పాటు సుమారు 50వేల మంది భక్తులు హాజరుకాగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీ ఆధ్వర్యంలో సిఐలు వరంగంటి రవి, రూరల్ సిఐ కిషోర్, హుజురాబాద్ సిఐ తిరుమల్‌గౌడ్, రూరల్ సిఐ పులి వెంకట్‌లతో పాటు పలువురు ఎస్సైలు, రెండు వందల మంది పోలీస్ సిబ్బంది గట్టి ఏర్పాట్లు నిర్వహించారు.

**హుజురాబాద్ డివిజన్‌లో రాములోరి కళ్యాణాలు..**

హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట, శంకరపట్నం, సైదాపూర్ మండలాల పరిధిలో ఆదివారం శ్రీరామనవమి పర్వదినాన డివిజన్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాలలో సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. జమ్మికుంట పట్టణంలోని రైల్వే కాలనీలో జరిగిన సీతరామ కళ్యాణ మహోత్సవానికి స్థానిక శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి దంపతులు, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు దంపతులు హజరై పట్టువస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. హుజురాబాద్ పట్టణంతో పాటు చెల్పూర్ సీతరామచంద్రస్వామి ఆలయంలో ప్రముఖ వేద పండితులు ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ రాములోరి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. కమలాపూర్ మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం జరుగగా, వావిలాల గ్రామంలో సీతారామచంద్రస్వామి వైభవంగా నిర్వహించారు. ఈ ప్రధాన ఆలయాలతో పాటు గ్రామాగ్రామాన రాములోరి కళ్యాణాలు ఘనంగా అత్యంత భక్తిశ్రద్దలతో జరిగాయి. ఎక్కడ చూసిన అంత రామనామస్మరణతో నియోజకవర్గం మారుమ్రోగిపోయింది.

# కంచె చేను మే(ప్)స్తోందా..?




**మొదటి పేజి తరువాయి..**

భీమారం మండల కేంద్రంలో అతి సమీపంలో సర్వేనెంబర్ 1308లో సుమారు 40ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఆ భూమిలో ఎక్కువగా ఎత్తైన గుట్ట ప్రాంతం ఉండడంతో గత తెలంగాణ ప్రభుత్వ సీతారామ ప్రాజెక్ట్‌కు అట్టి భూమిని బదులాయింపుగా అటవీ శాఖకు అప్పగించింది.



గుట్ట ప్రాంతం కాకుండా అట్టి సర్వే నెంబర్‌లో కొంత చదునైన భూమి ఉన్నందున 2002సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కాలనీ నిర్మించగా, మరి కొంత భూమిలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు, అందులో కొంత స్మశాన వాటిక, బర్ల మందకు ఉపయోగించుకుంటున్నారు. అట్టి స్థలంలో 2013లో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నిర్మిస్తున్న రెండు గదుల ఇళ్ల నిర్మాణం చేపట్టారు. అట్టి సర్వే నెంబర్‌లో ప్రధాన రహదారికి అతి సమీపంగా మూడు ఎకరాల భూమి ఉండగా, ఆ భూమిని ఏ విధంగానైనా కబ్జా చేసేందుకు వ్యూహం పన్నారు. ఆ భూమిలో సంఘాల పేరిట, ఇంటి స్థలాలు లేనివారికి ప్రభుత్వం అనుమతి ఇస్తుందంటూ రాత్రికి రాత్రి ఒక రూంతో పాటూ తాత్కాలికంగా నిర్మాణాలను దర్జాగా నిర్మించుకున్నారు. ఈ స్థలం ముందు నుండే భీమారం మండల రెవెన్యూ కార్యాలయం వెళ్లే దారి ఉండడం,



ప్రతి రోజు జరుగుతున్న అక్రమ కట్టడాన్ని అధికారులు అటు వైపుగా వెళ్తున్నా చూసి చూడనట్టుగా వ్యవహరించడంతో కోట్ల విలువ చేసే భూమి అక్రమంగా కబ్జాకు గురౌతున్నా, అధికారులు పట్టించుకోకపోవడంలో అంతర్యం ఏమిటోనని మండల కేంద్ర ప్రజలు ముచ్చటిస్తున్నారు. వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ సహకారంతో భవన సముదాయాలు మంజూరీ కావడం, ఆరు నెలల క్రితం మండల కేంద్రానికి విద్యుత్ సబ్ స్టేషన్, మూడు నెలల క్రితం మండల కేంద్రంలో 30పడకల ఆస్పత్రి మంజూరీ అయ్యాయి. అట్టి నిర్మాణాలను కబ్జాకు గురౌతున్న స్థలంలో కాకుండా గుట్టకు మరో వైపు భూమిలోనే నిర్మించుటకు రెవెన్యూ అధికారులు నిర్ణయించి ప్రభుత్వానికి నివేదిక పంపారు. నివేదిక పంపిన స్థలంలో గత 20సంవత్సరాలుగా వరి కొనుగోలు కేంద్రాలు, దసరా, బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తుండంతో ఈ భవన సముదాయాలు నిర్మాణం చేపట్టవద్దని, భూ కబ్జాకు గురౌతున్న స్థలంలో ఈ నిర్మాణాలు చేపట్టాలని కోరుతూ స్థానిక కుల సంఘాలు, ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే నూతన ఆస్పత్రిని కబ్జాకు గురైన స్థలంలో కట్టడాలను తొలగించి అక్కడ నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించినట్లు సమాచారం. ఎమ్మెల్యే ఆదేశాలను భేఖాతరు చేస్తూ అట్టి భూమిపై రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అట్టి అక్రమ నిర్మాణాలను తొలగించాలని, ఆ స్థలంలో ఆస్పత్రి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు కోరుట్ల ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. వినతులకు స్పందించని అధికారులు గతంలో తాము ప్రతిపాదించిన స్థలంలోనే ఆస్పత్రి నిర్మాణం బాగుంటుందని గ్రామస్తులకు అధికారులు తెలపడంతో ఆశ్చర్యానికి లోనయ్యారు. అధికారుల చర్యలతో ఆగ్రహించిన గ్రామస్తులు గ్రామ కుల సంఘాల ఐక్యవేదికతో జిల్లా కలెక్టర్‌ను కలువాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు మత్తు వీడి కబ్జాకు గురౌతున్న స్థలాలను పరిరక్షిస్తూ, అట్టి స్థలాల్లో ప్రభుత్వ సముదాయాలు ఏర్పాటు చేయాలని, ఈ భూకబ్జా విషయంలో ఉన్నతాధికారులు చొరవ చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# తెలంగాణ సొమ్మును దోచుకుని ఢిల్లీకి కప్పం కడుతున్నారు

**మొదటి పేజి తరువాయి..**

అని ప్రశ్నించారు. సచివాలయంలో కాంగ్రెస్ నేత రివ్యూ చేయడమేంది? తెలంగాణలో పాలన భ్రష్టు పట్టిందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?" మండిపడ్డారు. ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బండి సంజయ్ తొలుత తన నివాసంలో, ఆ తరువాత కరీంనగర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.

దేశ ప్రజలకు, కార్యకర్తలందరికీ బీజేపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. 45 ఏళ్లుగా బీజేపీ అనేక ఒడిదొడుకులు, అవమానాలను అధిగమించిన పార్టీ బీజేపీ. వేలాది మంది కార్యకర్తల బలిదానాలు, లక్షలాది మంది పోరాటాలతో అధికారంలోకి వచ్చిన పార్టీ బీజేపీ. జాతీయ భావజాలం, సిద్ధాంత బలమే బీజేపీ ఈ స్థాయికి చేరింది. 2019లోనే బీజేపీ 18 కోట్ల సభ్యత్వంతో ప్రపంచంలోనే నెంబర్ వన్ పార్టీగా అవతరించింది. 16 రాష్ట్రాల్లో సొంతంగా, 6 రాష్ట్రాల్లో కూటమి ద్వారా ప్రభుత్వాలను కొనసాగిస్తున్నం. వాజ్ పేయి ఆధ్వర్యంలో ప్రోక్రాన్ అణుపరీక్షలతో దేశ సత్తా చాటినం. స్వర్ణ చతుర్భుజి పేరుతో జాతీయ రహదారులను విస్తరించిన ఘనత బీజేపీదే. చిట్టచివరి వ్యక్తులకు సంక్షేమ ఫలాలు అందించాలన్న దీన్ దయాళ్ ఆశయాలను కొనసాగిస్తున్నాం.

మోదీ పాలనలో భారత్ ఆర్థిక ప్రగతిలో అద్భుత ఫలితాలను కనబరుస్తోంది. అభివృద్ధి, సంక్షేమంలో దేశం దూసుకుపోతోంది. కేంద్ర సంక్షేమ పథకాలను పూర్తిగా తెలంగాణలో అమలు చేయడం లేదు. అన్ని రాష్ట్రాలను సమాన దృక్పథంతో చూస్తూ అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం మోదీదే.

రేషన్ షాపుల వద్ద ప్రజలకు ఇచ్చేది మోదీ బియ్యమే. కిలోకు రూ.37 లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం మోదీదే. సన్న బియ్యం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భరించేది రూ.10 లే. అట్లాంటప్పుడు రేషన్ షాపుల వద్ద ప్రధాని ఫోటో ఎందుకు పెట్టకూడదు?. రూ.10లకు కిలో సన్నబియ్యం ఎక్కడైనా వస్తాయా?. ఆ విషయాన్ని తెలుసుకుని మంత్రులు, కాంగ్రెస్ నేతలు మాట్లాడితే మంచిది. బీజేపీ కార్యకర్తలారా....గ్రామగ్రామాన తిరిగి ప్రజలకు రేషన్ బియ్యంపై వాస్తవాలు వివరించండి. వడ్ల కొనుగోలు నుండి బియ్యం దాకా ప్రతిపైసా కేంద్రమే చెల్లిస్తోంది. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి నిధులన్నీ ఎవరు చెల్లిస్తున్నారో చెప్పాలి.

తెలంగాణలో కాంగ్రెస్ పాలన భ్రష్టు పట్టింది. 6 గ్యారంటీలకు దిక్కులేకుండా పోయింది. ముఖ్యమంత్రి రబ్బర్ స్టాంప్ లా మారారు. జన్ పథ్, గాంధీభవన్ ద్వారా పాలనను కొనసాగిస్తున్నారు. మంత్రివర్గంలో ఎవరుండాలనేది కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందనడం విడ్డూరం. . కాంగ్రెస్ అవినీతి పాలనను అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైంది.

హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై మజ్లిస్ ను గెలిపించాలనుకుంటున్నయ్. హైదరాబాద్ ను మజ్లిస్ కు అప్పగించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయి. దేశ ద్రోహ పార్టీ మజ్లిస్...దేశభక్తి పార్టీ బీజేపీ. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దేశద్రోహ పార్టీకి, దేశభక్తి పార్టీకి మధ్య జరుగుతున్న ఎన్నికలివి. ఎవరి పక్షాన నిలబడి ఓటేస్తారో...హైదరాబాద్ కార్పొరేటర్లు, ఓటర్లు ఆలోచించాలి. సిద్ధాంతం కోసం పనిచేసే బీజేపీ అభ్యర్థి గౌతంరావు గెలుస్తారనే నమ్మకం ఉంది. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్నడో కుమ్మక్కైనయ్. చెన్నయ్ లో డీలిమిటేషన్ మీటింగ్ కు రెండు పార్టీలు కలిసే హాజరైనయ్. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రెండు పార్టీలు కలిసే ఓటేసినయ్. అని వివరించారు..

# అంగారంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని శివవీధి శివాలయం ఆలయంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామనవమి పురస్కరించుకొని ఆలయంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించి. ప్రత్యేకంగా అలంకరించిన మండపాన్ని పలు పుష్పాలతో చక్కగా అలంకరించిన. మండపంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఆసీనులు చేసి వేదమంత్రాల మధ్య అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణాన్ని నిర్వహించగా విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని తిలకించారు ఈ కళ్యాణాన్ని ఆలయ అర్చకులు రంజితా చారి, వేద బ్రాహ్మణోత్తములు పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కళ్యాణాన్ని విశేష సంఖ్యలో భక్తులు ప్రముఖులు పాల్గొని స్వామి అమ్మ దర్శించుకుని మహిళలు స్వామి అమ్మవారికి కోడిబియ్యాన్ని సమర్పించారు. అనంతరం భక్తులు స్వామి అమ్మ దర్శించుకున్నారు అనంతరం భక్తులకు కళ్యాణ అక్షంతలను తీర్థప్రసాదాలు అన్నప్రసాదాన్ని ఆలయ నిర్వాహకులు నిర్వహించారు.

# వైభవంగా మామిడిపల్లిలో రాములోరి కల్యాణం

కొనరావుపేట, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం మామిడిపల్లి శ్రీ సీతారామ స్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. దీంతో రాముల గుట్ట రామనామ స్మరణతో మార్మోగింది. ఆలయ అధికారులు స్వామివారి కళ్యాణ మండపాన్ని పచ్చని తోరణాలు, రంగు రంగుల పూలతో ముస్తాబు చేశారు. అనంతరం స్వామివారి వైపు అర్చకులు, అమ్మవారి వైపు అధికారులు ఉండి ఎదుర్కోలు ఘట్టాన్ని అపూర్వంగా నిర్వహించారు. అధికారులు పట్టు వస్త్రాలు తీసుకు వచ్చి స్వామివారికి సమర్పించారు. యజ్ఞాచార్యులు మరింగంటి రామగోపాల చార్యులు, అర్చకులు తిరునహరి కృష్ణ, లక్ష్మణ్ శ్రీ సీతారామ స్వామి ఉత్సవ విగ్రహాలను నూతన పట్టు వస్త్రాలతో అలంకరించారు. పల్లకిలో స్వామివారి విగ్రహాలను ఉంచి మంగళవాయిద్యాలు, భక్తుల భజన సంకీర్తనలతో ముస్తాబు చేసిన వేదికపైకి తీసుకెళ్లారు. అనంతరం వేదమంత్రోచ్ఛరణల మధ్య సుముహూర్తమున స్వామివారు అమ్మవారి మెడలో మంగళధారణ చేశారు. ఈ కళ్యాణ క్రతువును వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన 30వేల మంది భక్తులు వీక్షించారు. అనంతరం వెంట తెచ్చుకున్న ఒడి బియ్యం, కట్న కానుకలను స్వామివారికి సమర్పించారు. కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయ అధికారులు స్వామివారి కళ్యాణానికి వచ్చిన భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంతోపాటుగా అన్నదానం నిర్వహించారు. గ్రామస్తులు, శ్రీ రామాంజనేయ సేవా సమితి సభ్యులు అన్నదాన సేవలో పాల్గొన్నారు. కాగా ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున భక్తులు రావడంతోపాటు పలువురు ప్రముఖులు కళ్యాణాన్ని తిలకించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ జడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ బండి నర్సయ్య కళ్యాణానికి హాజరై స్వామివారి కళ్యాణాన్ని వీక్షించారు. ఇక్కడ సూపరింటెండెంట్ వెంకట ప్రసాద్, డిఈ మహిపాల్ రెడ్డి, ఏఈ నాగరాజు, ఇన్చార్జి నరేందర్, జూనియర్ అసిస్టెంట్లు దేవయ్య, లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్ రాంరెడ్డి తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

# మామిడిపల్లిలో చోరీ

**- 8తులాల బంగారం, 20తులాల వెండి ఎత్తుకెళ్లిన దొంగలు**

**- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి**

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం మామిడిపల్లిలో చోరీ జరిగింది. 8తులాల బంగారం, 20 తులాల వెండి పట్ట గొలుసులు గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ బీ అనే మహిళ తన భర్త చనిపోవడంతో ఒంటరిగా ఉంటుంది. ఈ క్రమంలో ఈ నెల 3న అదే గ్రామంలో నివాసముంటున్న తన పెద్ద కుమారుడు అబ్దుల్ ఇంటికి వెళ్లి అక్కడే ఉండిపోయింది. తాళం వేసిన ఇల్లును గమనించిన దొంగలు ఇదే అదునుగా భావించి ఈ నెల 4న రాత్రి సమయంలో తాళం పగలగొట్టి ఇంట్లో చొరబడ్డారు. ఇంట్లో ఉన్న వస్తువులను చిందరవందర చేయడంతోపాటు తాళం ఉన్న బీరువాను తెరిచి అందులో ఉన్న 8తులాల బంగారు ఆభరణాలు, పెద్ద గొలుసు, చెవుల కమ్మలు, చెవుల దుద్దులతోపాటు 20 తులాల వెండి పట్ట గొలుసులు అపహరించారు. ఆదివారం ఇంటి పక్కన ఉన్న చిన్న కోడలు కింద పడి ఉన్న తాళంను చూసి తన భర్త షబ్బీర్కు సమాచారం అందించింది. వెంటనే షబ్బీర్ తన కుటుంబ సభ్యులతోపాటు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలిసిన ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. బాధితురాలు షేక్ హుస్సేన్ బీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 4న షేక్ హుస్సేన్ బీ ఇంటికి సమీపంలో మరో మహిళ నిమ్మరాజుల లక్ష్మి ఇంటి తాళాన్ని కూడా దొంగలు పగలగొట్టారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్

ధర్మారం ప్రభాతవార్త:

ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామ శివారులో ఆదివారం రోజు పేకాట ఆడుతున్న వ్యక్తులను ధర్మారం ఎస్సై శీలం లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి నగదు రూపాయలు 11500 రూపాయలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మణ్ తెలిపారు.

# ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల మహేష్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించిన అనంతరం కొప్పుల మహేష్ మాట్లాడుతూ దాదాపు పది సంవత్సరాల క్రితం దేశ ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసిందని, శక్తి వంతమైన భారతదేశ నిర్మాణమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ అవినీతిరహిత సుపరిపాలన సాగిస్తున్నారని దేశంలో మూడవసారి గెలవడం బీజేపీ ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనం అని అన్నారు. తెలంగాణలో హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి శంకరయ్య, మెండే రాజయ్య, బుసారపు రవీందర్ గౌడ్, నాడెం పోశయ్య, కోడూరి రాజేశ్వర్, వేంసాని కొమురయ్య, బోడిగే లక్ష్మణ్, మెండే నర్సయ్య, మారం ఐలయ్య, నిట్టు బీరయ్య, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, ఆయిల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# టి. బి. ఏ.ఉపాధ్యక్షుడిగా డా. వేణు గోపాల్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ డా. వేణు గోపాల్ రెడ్డి ఇటీవల హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఎన్నికలలో బాస్కెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపికైన సందర్భంగా ఆదివారం జగిత్యాల బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డా. వేణుగోపాల్ రెడ్డి ని సీనియర్ బాస్కెట్ బాల్ క్రీడాకారులు సన్మానించారు. బాస్కెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపికైన డా. వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతు నన్ను సన్మానించిన సీనియర్ క్రీడాకారులకు కృతజ్ఞతలు తెలుపుతూ క్రీడాకారులు చిన్న తనం నుండి క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ జాతీయ స్థాయికి ఎదగాలని కోరుతూ, బాస్కెట్ బాల్ అసోసియేషన్ కు తన వంతు కృషి ఉంటుందని తెలిపారు. సీనియర్ క్రీడాకారులు విశ్వప్రసాద్, నిరంజన్, రవికుమార్, కృష్ణప్రసాద్ లక్ష్మన్, రాజేందర్, శేషి, నరేష్, వినయ్, మంగా, హరీష్, క్రీడాకరులు పాల్గొన్నారు.

# కమనీయం రమనీయం శ్రీ సీతారాముల కళ్యాణం

**-పలు గ్రామాల్లో రాములోరి కళ్యాణ వేడుకలు**

ప్రభాతవార్త ఎలిగేడు:



శ్రీరామనవమిని పురస్కరించుకొని మండలంలోని సుల్తాన్పూర్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం రాముల పల్లెలోని శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవాలయం ధూళికట్ట నరసాపూర్ లాలపల్లి ఎలిగేడు గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు సీతారాముల విగ్రహాలను పురవీధుల గుండా ఊరేగించి నూతన వస్త్రాలు రంగురంగుల పూలతో అలంకరించి వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు పురస్కరించుకొని భక్తులు ఉదయాన్నే దేవాలయాల్లోకి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సుల్తాన్పూర్ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం రాముల పల్లెలోని శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయాల్లో కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు శ్రీరాముడి కృప వల్ల ప్రజలు సుఖశాంతులతో పాడిపంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా వీక్షించారు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమాల్ని నిర్వహించారు ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచి హర్షణ పెళ్లి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుబ్యాల సంతోషరావు వెంకటేశ్వరరావు రమేష్ వెంకట్ రెడ్డి సత్యం తిరుపతి గౌడ్ ప్రభుత్వ పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మజ్జిగ పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

శ్రీ రామనవమి సందర్భంగా గోదావరిఖని రాంమందిర్ వద్ద జరిగిన వేడుకల్లో స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు వేసవి దృష్ట్యా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు మజ్జిగ పంపిణీ చేశారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని భక్తుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు.

# కల్యాణం... కమనీయం...

**- కన్నుల విందు చేసిన రాములోరి కల్యాణం**

ముత్తారం, ప్రభాతవార్త:



కల్యాణం... కమనీయంగా రాములోరి కల్యాణం జరిగింది. ముత్తారం మండలంలోని ముత్తారం, ఖమ్మంపల్లి, లక్కారం గ్రామాల్లో శ్రీ రామనవమిని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కల్యాణ తంతు కన్నుల విందు చేసింది. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ స్వామివారికి వేద పండితుల మంత్రోచ్ఛరణలు, డప్పులు చప్పుళ్లు, భాజా భజంత్రీల నడుమ మంగళాధారణ చేపట్టి కల్యాణ వేడుకలను కన్నుల పండుగగా చేపట్టారు. ఈ వేడుకల్లో వందలాది మంది భక్తజనం పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా రామనామ స్మరణలు, భక్తి పాటలతో ఆయా గ్రామాల్లోని ఆలయాలు మారుమోగాయి. కాగా శ్రీ రామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి పాల్గొని భారతమాత చిత్రపటానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరించారు. సంజీవ రెడ్డి మాట్లాడుతూ 1980 లో బిజెపి పార్టీ ఆవిర్భవించిందని గతంలో 2 పార్లమెంట్ స్థానాలు ఉన్న బిజెపి పార్టీ అంచెలంచెలుగా నరేంద్రమోడీ న్యాయకత్వంలో మూడు సార్లు కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డ్ మెంబర్ నుంచి మొదలుకొని పై స్థాయి వరకు అన్ని స్థానాలను బిజెపి పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కదారి అశోక్ రావు, సాదరి మహేందర్ యాదవ్, మిట్టపల్లి ప్రవీణ్, లంక శంకర్, తిరుపతి, కామని రాజేంద్రప్రసాద్, గుజబింకర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

**- ఆద్యాంతం రమణీయంగా సాగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం**

**- వేలాది మంది భక్తులు హాజరు**

కోరుట్ల, ప్రభాతవార్త:





పట్టణంలోని పుల్ వాగు సమీపంలో గల శ్రీ సీతారాముల ఆలయంలో శ్రీరామనవమి ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయంలో శ్రీ సీతారాముల మూల విరాట్లకు ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు యాగాలు చేపట్టారు. ఆలయం లోని మూలవిరాట్లకు ఫల పంచామృతా భిషేకాలు పుణ్యాహవాచనం, గౌరీ గణపతి పూజ, సర్వతోభద్ర మండల, వాస్తు, యోగిని, కలశస్థాపన, చేసి మేల తాళాల మధ్య పచ్చని పందిరిలో దశరథ మహారాజు కుమారుడు సద్గుణ సంపన్నుడు శ్రీ రామచంద్రుడికి జనక మహారాజు కూతురు జానకినిచ్చి జరిపిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అధ్యంతం రమణీయంగా సాగింది. అలాగే పట్టణంలోని శ్రీ సాయిబాబా ఆలయం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం శ్రీ అష్టలక్ష్మి ఆలయాల్లో శ్రీరామనవై వేడుకలను చేపట్టారు ఈ ఆలయాల్లో సైతం శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగ చేపట్టారు. శ్రీరామనవమి వేడుకల్లో వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ రామ చంద్రుని దర్శించుకుని భక్తులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు బీర్నంది నరసింహ చారి, ఇందుర్తి మధుసూదనాచారి ఫణీంద్ర శర్మ ఆలయాల నిర్వాహకులు బూరుగురామస్వామి, సుభద్ర, ఎలిసెట్టి భూమిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మండల అధ్యక్షుడు కొంతం రాజం నాయకులు అన్నం అనిల్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, నాగభూషణం సత్యనారాయణ లతోపాటు పలువురు నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# లిటిల్ జీనియస్ స్కూల్ వీడ్కోలు హంగామా

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:

స్థానిక పి.బి. గార్డెన్స్ లో లిటిల్ జీనియస్ హైస్కూలు తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాల కరస్పాం డెంట్ బండి మహాదేవ్ అధ్యక్షతన నిర్వహించబడిన ఈకార్యక్రమానికి కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్రమశిక్షణ కూడిన చదువు తో ఉన్నత స్థానాన్ని పొందాలని ప్రణాళిక బద్దంగా జీవితాన్ని దిద్దుకోవాలని అన్నారు. డాక్టర్ స్వీతి అనూప్ రావు మాట్లాడుతూ ఉన్నత విలువలు కలిగిన జీవితం ఉన్నత స్థానాన్ని స్థాయిని అందిస్తుందని దానికోసం నిరంతరం శ్రమించాలని చిన్ననాటి నుంచి క్రమశిక్షణతో చదువుకోవడమే మార్గమని అన్నారు. పాఠశాల పేరెంట్స్ టీచర్స్ అసోసి యేషన్ సెక్రటరీ యూసుఫ్ అలీ మాట్లాడుతూ అజ్ఞానమనే చీకటులను తొలగిస్తూ జ్ఞాన సముపార్జన పెంచుకోవాలని థామస్ అల్వా ఎడిసన్ బల్బును కనుగొనకపోతే మనం ఈరోజు చీకట్లో వుండేవారిమని అలా చిన్ననాటి నుండే పరిశోధనలు చేస్తూ కొత్తకొత్త విషయాలను కనుగొనాలని మంచి సైంటిస్టులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి మహాదేవ్ , హైస్కూల్ ప్రిన్సిపాల్ కలకుంట్ల రాధాకృష్ణ , ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద , ప్రీప్రైమరీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి , పాఠశాల డైరెక్టర్ కొత్త రాజు , పాఠశాల అడ్వైజర్ కటుకం శుకర్ , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ బండి లావణ్య , జ్యోతి , ఉపాధ్యాయులు ప్రమీల , సుధాకర్ , జీవిత , మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లాపూర్ మండల కేంద్రంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం

మల్లాపూర్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షుడు శ్రీ గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ అధ్యక్షులు మరియు శక్తి కేంద్రం ఇంచార్జి లకు నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ . బీజేపీని ఆదరించి అఖండ విజయాలు అందిస్తున్న దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు అలాగే ఒకప్పుడు 2 సీట్లతో ప్రస్థానం ప్రారంభించిన బీజేపీ.. ఇప్పుడు దేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించింది. దీనికి మూల కారణం సైద్ధాంతిక నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలే. సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన వారే బీజేపీ నాయకులు. కానీ.. కుటుంబ పార్టీల్లో చెట్టు పేరు చెప్పుకుని పబ్బం గడుపుకునే వారే ఎక్కువ. అందుకే దేశ ప్రజలు అలాంటి పార్టీలను దూరం పెట్టి భారతీయ జనతా పార్టీకి పట్టం కడుతున్నారు. పార్టీని సమర్థంగా నడిపించడమే కాకుండా దేశాన్ని విశ్వగురువుగా నిలిపేందుకు గౌరవ ప్రధానమంత్రి మోదీ శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. 2047 నాటికి వికసిత్ భారత్‌ను సాకారం చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈ మహత్కార్యంలో మనమందరం భాగమవుదాం. పార్టీ కోసం నిబద్ధతతో పని చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం నర్సారెడ్డి మండల ఉపాధ్యక్షుడు లవంగ శివ మరియు బూత్ అధ్యక్షులు ఇల్లెందుల మనోజ్ కుమార్, కోలా రాజేందర్, ఎర్ర రాజు మరియు శక్తి కేంద్ర ఇన్చార్జి మొరపు జలపతి బిజెపి నాయకులు ముస్కెరి సంతోష్, మొరపు జలపతి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండగ గా శ్రీ సీతారాముల కళ్యాణం

ఓదెల ప్రభాతవార్త.

ఓదెల మండలం పెద్దపల్లి జిల్లాలోని అతి పెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండగ గా నిర్వహించినారు ఈ సందర్భంగా ఆలయ ఈవో బి సదయ్య స్వామివారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు అందజేసినారు వేద పండితులు అరుట్ల శ్రీనివాస్ చార్యులు, ఆరుట్ల నరసింహాచార్యులు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని కనుల పండుగ గా నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు చారు. అలాగే ఓదెల మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా భక్తులకు తగు సౌకర్యాలు ఆలయ ఈవో బి సదయ్య ఏర్పాటు చేసినారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ గౌడ్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆ రెల్లి సరోజన మొండయ్య ఐరెడ్డి కిషన్ రెడ్డి డాక్టర్ సతీష్ రాపర్తి మల్లేష్ చింతం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించినారు స్వామివారి కళ్యాణానికి వచ్చిన భక్తులకు ఓదెల వాస్తవ్యులైన ప్రముఖ సినిమా డైరెక్టర్ సంపత్ నంది అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిం వెంకటస్వామి మొగిలి ఆలయ అధికారులు తదితర గ్రామాల ప్రజలు నాయకులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త



## వీర హనుమాన్ విజయ యాత్రను విజయవంతం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త:



మన దేశం, ధర్మం దేవాలయ రక్షణకై, సనాతన సంస్కృతి, గో సంరక్షణకై దేశమంతా ఘనంగా నిర్వహించుకునే హనుమాన్ జన్మదిన సందర్భంగా పట్టణంలోని భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఈ నెల 8 మంగళవారం రోజు వీర హనుమాన్ విజయాత్ర ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ వీర హనుమాన్ విజయ యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ వీర హనుమాన్ విజయ యాత్రలో కోరుట్ల మండలంలోని గ్రామాల ప్రజలు హనుమాన్ దీక్షాపరులు ప్రముఖులు హిందూ బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్, బిజెపి, ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



శ్రీరామ నవమి పర్వదిన సందర్భంగా కోరుట్ల లోని శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల లో విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ప్రబంధ కారిణి కార్యదర్శి వనపర్తి చంద్ర మోహన్ రమ్య దంపతుల ఆధ్వర్యంలో శ్రీరామునికి పూజా కార్య క్రమాలు నిర్వహించారు. విద్యాపీఠం ఏ విధంగా ఆవిర్భవించిందో వివరించారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి చెట్పల్లి శంకర్, ఉపాధ్యక్షులు వడ్లకొండ రాజ గంగాధర్, సభ్యులు ముదిగొండ రాజేశం, బీమనాతి రాజగంగారం, ప్రబంధ కారిణి సహ కార్యదర్శి కొత్త సందీప్, సభ్యులు అందె శివ ప్రసాద్, కొండ బత్తిని అమర్నాథ్, తాడికొండ విశాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్, ఆచార్య బృందం పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్స వేడుకలు..

**కళ్యాణం కమనీయం శ్రీరామచంద్రుని వైభోగం**

**బీర్ పూర్ ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని అన్ని గ్రామాలలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళ్యాణం కమనీయం ఆ శ్రీరామచంద్రుని వైభోగం చూడటానికి కనువిందుగా మండలంలోని ప్రతి గ్రామంలో బీర్పూర్, నర్సింహులపల్లి ,తుంగూర్ , కొల్వాయి,తాళ్ల ధర్మారం ,మంగేళ, కమునూర్ ,గ్రామాలలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు అంబరాన్ని దాటాయి. అన్ని గ్రామాలలో శ్రీరామచంద్రుని నామస్మరణతో మార్మోగాయి ప్రతిపల్లెలో ఉదయం నుంచి సీతారాముల కళ్యాణ ఏర్పాట్లలో హనుమాన్ దీక్ష పరుల శ్రీరామ నామస్మరణలో అన్ని గ్రామాలలోని హనుమాన్ దేవాలయాలలో,సీతారాముల మందిరాలు లో కళ్యాణ వేడుకలతో ఆర్భాటలు అంబరాన్ని అంటాయి. కళ్యాణ ఏర్పాట్ల హంగామాలతో దివి నుండి భువికి దిగివచ్చిన విధంగా భావించి అర్చకుల కళ్యాణ వేదమంత్రాలతో సీతారాముల గొప్పదనం భార్య భర్తల అభినయ సంబంధాల గురించి వివరించిన విధానం అద్భుతం అనిర్వచనీయం. ఏ చోట చూసిన ఈ గ్రామాన్ని చూసిన జైశ్రీరామ్ జైశ్రీరామ్, జై హనుమాన్ జై హనుమాన్ ,జై శ్రీరామ్ అనే నామస్మరణ కాషాయ జెండాలతో కాషాయ తోరణాలతో పెళ్లి పందిళ్ళతో ముత్యాల తలంబ్రాలు వేడుకలు వధూవరుల తరఫున పట్టు వస్త్రాల సమర్పణ జీలకర్ర బెల్లం పూస్తే అలంకరణ వేడుక సంబరాలు నిజ కళ్యాణాన్ని తలపించే లాగా జరిపించి భగవాన్ నామస్మరణతో తరించి పోయారు. మండలంలోని శ్రీ సీతారాముల పుణ్యక్షేత్రం కొల్వాయి గ్రామంలో శ్రీరామచంద్రుడు స్వయంబుగా కొలువైన మందిరంలో జాతర బ్రహ్మోత్సవాలు శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవంతో ప్రారంభం అయినాయి. సీతారాముల కళ్యాణం కనువిందుగా చూడముచ్చటగా అంగరంగ వైభవంగా జరిపించారు. సీతారాముల కళ్యాణం లో భాగంగాఅన్ని కళ్యాణ వేడుకల వద్ద కళ్యాణ అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామనవమి పురస్కరించుకొని ఆలయంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించి. ప్రత్యేకంగా అలంకరించిన మండపాన్ని పలు పుష్పాలతో చక్కగా అలంకరించిన. మండపంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఆసీనులు చేసి వేదమంత్రాల మధ్య అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించగా విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని తిలకించాటు ఈ కళ్యాణాన్ని ఆలయ అర్చకులు రంజిత చారి, వేద బ్రాహ్మణోత్తములు పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కళ్యాణాన్ని విశేష సంఖ్యలో భక్తులు ప్రముఖులు పాల్గొని స్వామి అమ్మ దర్శించుకుని మహిళలు స్వామి అమ్మవారికి కోడిబియాన్ని సమర్పించారు. అనంతరం భక్తులు స్వామి అమ్మ దర్శించు కున్నారు అనంతరం భక్తులకు కళ్యాణ అక్షంతలను తీర్థప్రసాదాలు అన్నప్రసాదాన్ని ఆలయ నిర్వాహకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సురేందర్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# తుంగూరు రామ్ సేన యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం

**సామాజిక సేవలో పోటీపడుతున్న యువత**

**బీర్పూర్ ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని తుంగూరు గ్రామంలో శ్రీ హనుమాన్ ఆలయంలో సీతారాముల కళ్యాణం, అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణం కమనీయం శ్రీరామ చంద్రుని వైభోగం చూడటానికి కనులవిందుగా సాగింది. గ్రామ గ్రామమంతా శ్రీరామచంద్రుని నామస్మరనలో తో మార్మోగింది. కళ్యాణ వేడుకలలో తుంగూరు యువత పోటీపడి సామాజిక సేవలో పాలుపంచుకున్నారు. సీతారాముల కల్యాణానికి విచ్చేసినటువంటి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాలను అందజేయడానికి రామ్ సేన యూత్ వారు ఐక్యంగా ముందుకు వచ్చి యూత్ సభ్యులు అంతా భగవంతుని సేవలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో అందరూ కలిసి కళ్యాణానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదాలు అందజేయడానికి ముందుకు వచ్చి అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక సేవలో పోటీపడి ముందుకు వచ్చిన రామ్ సేన యూత్ వారిని హనుమాన్ దీక్ష పరులు తుంగూరు గ్రామ ప్రజలు యువత మాజీ ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా రామ్ సేన యూత్ వారు మాట్లాడుతూ సామాజిక సేవలో తాము ఎల్లప్పుడూ ముందు ఉంటామని తమ కష్టార్జితంలో తలో కొంత సేకరించుకొని సామాజిక సేవ కార్యక్రమంలో పాలుపంచు కుంటామని ఇకనుండి గ్రామంలో ఎలాంటి దైవకార్యం జరిగినా ఏదైనా ప్రజాసేవ కార్యక్రమంలో యూత్ అంతా ఐక్యంగా ప్రతినెల సామాజిక సేవల కోసం కొంత మొత్తం జమ చేసుకుంటున్నామని తెలిపారు. ఈరోజు శ్రీ సీతారాముల కళ్యాణం లో పాలుపంచుకోవడం తమ అదృష్టమని తమ యూత్ పేరే రామ్ సేన



యూత్ అని అటువంటి రాముని కళ్యాణం లో భాగస్వామ్యం అయి అన్న ప్రసాద కార్యక్రమాలు, ఏర్పాటు చేయటం తమ పూర్వజన్మ సుకృతం అని ఆ శ్రీరామచంద్రుని ఆశీర్వాదంతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమంలో పాలుపంచుకుంటామని భగవంతుని కృప వలనే ఈరోజు సేవా కార్యక్రమంలో పాలుపంచు కుంటమని తమకు సహకరించినటువంటి గ్రామ పెద్దలకు హనుమాన్ దీక్ష పరులకు గురు స్వాములకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా భాజపా 45వ ఆవిర్భావ దినోత్సవం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షుడు బండ నరసింహారెడ్డి పార్టీ జెండా ఎగరవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, అధ్యక్షులు నరసింహారెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా అంత్యోదయ విధానంతో ఏకాత్రత మానవ వాద ఆధారంగా ఆర్థిక సంస్కృతిక జాతీయవాదమే లక్ష్యంగా దేశహితం కోసం పాటుపడే ఏకైక పార్టీ అని అన్నారు. ప్రపంచంలో అతిపెద్ద సభ్యత్వం కలిగి ఉన్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. పార్టీ సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు కోరారు. ఈ



కార్యక్రమంలో బిజెపి నాయ కులు బుచ్చి రాములు, మచ్చ రాజు, పులి తిరుపతి, మంచాల భూమేష్, చిరంజీవి, బైరి హరీష్, వెంకట్రావు, శేఖర్, కొమురయ్య, మహేందర్, శ్రీనివాస్ గౌడ్,

# ఆలయాలలో ప్రత్యేక పూజ నిర్వహించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం శ్రీరామనవమిని పురస్కరించుకొని రూరల్ తిప్పన్నపేట చల్గల్ గ్రామాలలోని హనుమాన్ ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ లక్ష్మి రూరల్ మండల సీనియర్ నాయకులు గంగారెడ్డి పట్టణ ప్రధాన కార్య దర్శి ఆనంద్ రావు నాయకులు తిరుపతి మహేష్ వెంకట్ రాజం శ్రీను సురేష్ నారాయణ గంగన్న సంజీవ్ గంగాధర్ చందు నాయ కులు హనుమాన్ భక్తులు తదితరులు ఉన్నారు



# జగిత్యాల వార్త

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



భారతీయ జనతా పార్టీ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తలు పని చేస్తున్నారని రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి సత్తా చాటుకుంటుందని అన్నారు.జగిత్యాల పట్టణంలో అన్ని వార్డుల్లో బిజెపి పార్టీ బలమైన అభ్యర్థులు ఉన్నారని జగిత్యాల మున్సిపల్ కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, సిరికొండ రాజన్న, బిజెపి జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, బిజెపి నాయకులు ఇట్యాల రాము,ముద్దం రాము, వోద్నాల మహేశ్,వోద్నాల రమేశ్,నాగభూషణం,రాగిళ్ల నారాయణ, కొక్కు రాములు, మామిడి సతీశ్, బందారి మల్లేశం, జంగిలి మహేష్, సిరిపురం బాలాజీ, జంగిలి రమేశ్, తుమ్మనపల్లి రాజశేఖర్,సుభాష్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సంరక్షణ,మహిళా చట్టాలపై అవగాహన సదస్సు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్, ,పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో ఆ సంఘాల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా వయోవృద్ధుల రక్షణ,పోషణ సంక్షేమ చట్టం పై సీనియర్ సిటిజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్,సఖి , భరోసా,మహిళా చట్టాలపై రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కే.కృష్ణా రెడ్డి లు అవగాహన కల్పించారు.ఆదివారం తెలంగాణ అల్ సీనియర్ సిటిజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ కార్యాలయం లో జరిగిన ఈ అవగాహన సదస్సుల్లో సీనియర్ సిటిజేన్స్,పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన వేడుకల్లో 20 మంది నిరుపేద వయోధికులకు పాదరక్షలు,గొడుగులు హరి ఆశోక్ కుమార్ అందజేశారు. కలెక్టర్ సత్యప్రసాద్ సూచనల మేరకు వయోధికులకుఅండగా ఉంటూ ఆర్డీవోలకు వృద్ధుల సమస్యల పరిష్కారం కు కేసులు దాఖలు జేస్తూ వారి సంక్షేమంకు కృషిచేస్తున్న సీనియర్ సిటిజేన్స్ జిల్లా,డివిజన్, మండల,గ్రామాల ప్రతినిధులను హరి ఆశోక్ కుమార్,రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కౌన్సెలింగ్ అధికారులు పి.సి.హన్మంత్ రెడ్డి,వజ్బా శివానందం,రాజ్ మోహన్,రాజయ్య, ఉపాధ్యక్షుడు ,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, కే.సత్యనారాయణ,జిల్లా టీ టీసీ జేఏసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ, పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ,సీనియర్ సిటిజేన్స్ జగిత్యాల మండల మహిళా అధ్యక్షురాలు బైరి రాధ, వివిధ సంఘాల నాయకులు సీనియర్ న్యాయవాది పి.సతీశ్ రాజ్, జర్నలిస్టు అల్లె రాము,,సింగం గంగాధర్,సింగం భాస్కర్, కాలగిరి గంగారెడ్డి,,ఎం డి.ఎక్బాల్,సయ్యద్ యూసుఫ్,యాకూబ్ హుస్సేన్, సీనియర్ సిటిజేన్స్,పెన్షనర్స్,టీ ఎన్జీఓ,టీ రెవెన్యూ,వివిధ యువజన,మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కమనీయం.. శ్రీ సీతారాముల కళ్యాణం

**సీతారాముల కల్యాణంలో పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే సంజయ్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం మెటుపల్లి పట్టణంతో పాటు డివిజన్ పరిధిలో కమనీయంగా శ్రీ సీతారాముల కళ్యాణం వేద పండితుల మంత్రోచ్చారన మధ్య వైభవంగా నిర్వహించారు.పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ కార్యక్రమంలో భాగంగా..ఖాదీ హనుమాన్ ఆలయం నుండి శ్రీరాములవారిని ఎదుర్కోలుగా ఎస్ఆర్ఎస్పి క్యాంపులోని రామాలయం వరకు తీసుకువచ్చి, శ్రీ కోదండ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.కల్యాణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్,మాజీ ఎమ్మెల్యే, ఖాదీ బోర్డు చైర్మన్ దంపతులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజినమ్మ, ఎస్సారెస్పీ అధికారి శ్రీనివాస్ వారి దంపతులు,ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ దంపతులు, ఆలయ కమిటీ నిర్వాహకులు మహాజన్ నర్సింలు దంపతులు కళ్యాణ వేదికలో పాల్గొనగా.. కమిటీ సభ్యులు,హనుమాన్ భక్త స్వాములు పట్టణ గ్రామీణ ప్రజలు కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణ వైభోగం వీక్షి ంచారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కళ్యాణ కార్యక్రమంలో భాగంగా చిన్నారుల నృత్యాలు ఆహుతులను అలరింప చేసాయి.

**మండలంలో..** మండలంలోని ఆత్మకూర్, జగ్గాసాగర్,మేడిపల్లి,వేంపేట గ్రామాల్లో శ్రీ రామనవమి సందర్భంగా ఆదివారం ఆయా ఆలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా స్వామి వారి పుస్తె మట్టెలు ఎదురుకోలు,కల్యాణ మండపంలో స్వామి వారి కల్యాణ కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య శ్రీ సీతారాముల కల్యాణం నిర్వహించారు.అనంతరం హోమం,పుణ్యాహవచనం,తీర్థ ప్రసాద వితరణతో కార్యక్రమం ముగించారు.ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణం విశిష్టతను పండితులు వివరించారు.జగ్గాసాగర్ లో స్వామి వారికి పుస్తె మట్టెలు ఇల్లెందుల కృష్ణమాచారి బహుకరించారు.కల్యాణం అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తిపిరెడ్డి జీవన్ రెడ్డి,విడిసి చైర్మన్, వైస్ ఛైర్మన్ బండ శ్రీనివాస్, గడ్డం చంద్ర శేఖర్, హనుమాన్ దీక్షా గురుస్వామి దుద్దుల తిరుపతి, ఆలయ అర్చకులు మునుగోటి రవి శర్మ,కృష్ణ శర్మ,సతీష్ శర్మ,నాయకులు కొమ్ముల రాజపాల్ రెడ్డి,చౌటుపల్లి అంజయ్య, తుమ్మల రాజారెడ్డి,విడిసి సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## సిఐని సన్మానించిన లింబాద్రి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని వేములకుర్తి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా రాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడానికి వచ్చిన మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ ను ఆదివారం కాంగ్రెస్ నాయకులు పెంట లింబాద్రి సాల్వాతో ఘనంగా సన్మానించారు. వేముల కుర్తి గ్రామానికి మొదటిసారిగా సీఐ రావడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఆయనతోపాటు నాంపల్లి వెంకటాద్రి, బుర్రి ముత్యం, బర్మ మల్లయ్య, దొనికెన రాజేష్, సింగిల్ విండో చైర్మన్ అంకతి రాజన్న, రాజారావు దేవదాస్, నాగేష్, పుప్పాల రాజేష్, గుడ్ల శ్రీధర్, పట్నం లక్ష్మణ్, సాయికుమార్, దాసు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాత వార్త:



మెట్టుపల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మెట్పల్లి పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు కోరుట్ల నియోజకవర్గ నాయకులు డాక్టర్ రఘు పట్టణఅధ్యక్షులు బొడ్ల రమేష్ మాట్లాడుతూ బూత్ అధ్యక్షులు మరియు శక్తి కేంద్రం ఇంచార్జి లకు నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ . బీజేపీని ఆదరించి అఖండ విజయాలు అందిస్తున్న దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు అలాగే ఒకప్పుడు 2 సీట్లతో ప్రస్థానం ప్రారంభించిన బీజేపీ ఇప్పుడు దేశంలోనే కాదు ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించింది. దీనికి మూల కారణం సైద్ధాంతిక నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలే. సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన వారే బీజేపీ నాయకులు. కానీ కుటుంబ పార్టీల్లో చెట్టు పేరు చెప్పుకుని పబ్బం గడుపుకునే వారే ఎక్కువ. అందుకే దేశ ప్రజలు అలాంటి పార్టీలను దూరం పెట్టి భారతీయ జనతా పార్టీకి పట్టం కడుతున్నారు. పార్టీని సమర్థంగా నడిపించడమే కాకుండా దేశాన్ని విశ్వగురువుగా నిలిపేందుకు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. 2047 నాటికి వికసిత్ భారత్‌ను సాకారం చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు ఈమహత్కార్యంలో మనమందరం భాగమవుదాం పార్టీ కోసం నిబద్ధతతో పని చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవ చేయడానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్ల పెల్లి సుఖేందర్ గౌడ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్ చింతల శ్రీకర్ గౌడ్ బీజేవైఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ధోనికెళ్ళ నవీన్ ఇల్లెందుల శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ చెట్ల పెల్లి మీన మద్దెలలావణ్య పుల్ల సౌజన్య సోమిరెడ్డి సునీత సీనియర్ నాయకులు కొల్లెపు శ్రీనివాస్ తోకల సత్యనారాయణ మోర్పాడ్ దేవ రాజం అంబల జగన్ సత్యనారాయణ గౌడ్ సుంకేట విజయ్ బొడ్ల నాగేష్ కొయ్యల లక్ష్మణ్ కలిగోట శ్రీకాంత్ రమేష్ యాదవ్ జెట్టి రూపేష్ సుంకే అశోక్ మర్రి నందకిషోర్ అరిగల రాకేష్ ముక్క నరేష్ దండక నరసయ్య కాదాసు శ్రీనివాస్ భోగ దత్తు శంభోజి వివేక్ బోడ మారుతి దితరులు పాల్గొన్నారు

## మండలంలో శ్రీరామనవమి వేడుకలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



శ్రీరామనవమి పురస్కరించుకొని గ్రామాల్లో ఆదివారం రాముల వారి ఆలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆయా గ్రామాల్లో ఆలయాల్లో రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు జరిగాయి. కాగా డబ్బా గ్రామంలో మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య ఇంటి నుండి రాములోడికి పట్టు వస్త్రాలను హనుమాన్ టెంపుల్ నుండి దేవుళ్లను గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎదుర్కొని ర్యాలీగా వచ్చారు. కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు డబ్బా రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధి గ్రామమైన మేడిపల్లిలో జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్లు జానశంకర్, తేలు నరేష్, కోటి రాజరెడ్డి, దుద్దుల గంగారెడ్డి, భూసరి మల్లేష్, పుప్పాల శ్రీనివాస్, బాలరాజ్, గుంటి ప్రవీణ్, పందెన నర్సయ్య, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్దే ధ్యేయంగా బిజెపి కృషి

**బిజెపి మండల అధ్యక్షుడు రాజపాల్ రెడ్డి**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



దేశంలో పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, దేశాభివృద్దే ధ్యేయంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని బిజెపి మెటుపల్లి మండల అధ్యక్షుడు కొమ్ముల రాజపాల్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగామెట్పల్లి మండలం ఆత్మకూరు గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఆదివారం పార్టీ జెండాను బిజెపి మండల అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాజపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ ప్రవచించిన ఏకాత్మత మానవత అంత్యోదయ సిద్ధాంత స్పూర్తితో పూర్వ జనసంఘ్ నుంచి రూపాంతరం చెంది భారతీయ జనతా పార్టీగా ఆవిర్భవించి నేటికి 45 సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంలో,పార్టీ అనేక ఒడిదుడుకులనుఎదుర్కొవడం జరిగిందన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ప్రజలందరి మన్నన పొందుతూ, రామ మందిర నిర్మాణం,ఆర్టికల్ 370 రద్దు,వక్ఫ్ బోర్డు సవరణ లాంటి దీర్ఘకాలిక సమస్యలను సుసాధ్యం చేస్తూ, ఒకవైపు పేద ప్రజల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలని ప్రవేశపెడుతూ, మరోవైపు దేశాభివృద్ధి ధ్యేయంగా దేశంలోని అన్ని రంగాలను బలోపేతం చేస్తోంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చుక్క సాగర్, మేడివెలిమెల రవి,కాటిపల్లి సురేష్, కుంట సాయి రెడ్డి,బీనవేని సాయికుమార్, వడ్లకొండ రాజేష్,మొండి భూమేష్, అనిరెడ్డి భూమేష్,తిపిరెడ్డి సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ స్వాములకు ముస్లిం సోదరుల నీటి వితరణ

మెట్ పల్లి,ప్రభాతవార్త:

పట్టణంలో ముస్లిం సోదరులు,హనుమాన్ స్వాములమధ్య వెల్లివిరిసిన మతసామరస్యం.వివరాల్లోకి వెళితే..కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి కాలినడకన వెళుతున్న హనుమాన్ స్వాములకు మెట్ పల్లి పట్టణానికి చెందిన జమతుల్ ఉల్మా డిస్టిక్ జనరల్ సెక్రటరీ ముక్తి మెహల్ శ్యామ్జి,జాహిద్ ముల్తాన్,ఎండి రైస్,ఎండి అజారుద్దీన్ తదితరులు ఆదివారం మంచి నీటి బాటిల్ లను అందించి, తమ సేవాభావాన్ని చాటుకోవడం పట్ల వీరిని పలువురు అభినందించారు.



## కుంగ్‌ఫూ నేర్చుకోవడంతో ఆత్మస్థైర్యం పెరుగుతుంది

ధర్మారం ప్రభాతవార్త:

ధర్మారం లో ఆదివారం రోజున కుంగ్‌ఫూ నేర్చుకోవడం వల్ల ఆత్మస్థైర్యం పెంపొందడంతోపాటు,ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని ధర్మారం ఎస్సై శీలం లక్ష్మణ్ అన్నారు.ఆదివారం ధర్మారంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్టుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఈసందర్భంగా ఎస్సై లక్ష్మణ్ మాట్లాడుతూ, ఆత్మరక్షణ కోసం ప్రతి ఒక్కరు మార్షల్‌ఆర్ట్స్ నేర్చుకోవాలన్నారు.కుంగ్ ఫూ నేర్చుకోవడం వల్ల దేహ దారుడ్యంతోపాటు,ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు.ఈసందర్భంగా 120 మంది విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. మార్కెట్ కమిటీ చైర్మన్ రుప్లా నాయక్,డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ అకాడమీ గ్రాండ్ మాస్టర్ రాజమల్లు,జనరల్ సెక్రటరీ కస్తూరి ప్రవీణ్,సీనియర్ మాస్టర్లు,శ్రీనివాస్,హరికృష్ణ,వెంకటస్వామి విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల బీజేపీ అధ్యక్షులు గంట అశోక్ అధ్యక్షతన వేడుకలను నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక తెలంగాణ స్థూపం ఎదుట పార్టీ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 45 సంవత్సరాల క్రితం జనసంగు నుండి భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి కాంగ్రెస్ పార్టీ చేసిన అరాచకాలకు దీటుగా సమాధానం చెప్పుతూ ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు దేశ వ్యాప్తంగా 500పై బడి ఎంపీ స్థానాలు దక్కించుకుని దేశంలోని అన్ని రాష్ట్రాలలో విస్తరించి ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగినటువంటి ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీయేనని వివరించారు. దేశంలోని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రజలంతా పలు రాష్ట్రాలలో బీజేపీ పార్టీని గెలిపించుకునేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో



పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ, గడ్డమీది ప్రసాద్‌రెడ్డి, సీనియర్ నాయకులు పత్తి స్వామిరాజు, రాజుగౌడ్, కృష్ణకాంత్ యాదవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు జమున, నాయకులు డాక్టర్ సత్యనారాయణ, గుర్రపు నాగరాజుగౌడ్, కోడె రమేష్, విగ్నేష్‌గౌడ్, దేవేందర్‌గౌడ్, సర్వోత్తం, మల్లేష్ యాదవ్, శ్రావణ్‌యాదవ్, అన్వేష్, మోహన్‌రాజు, భాస్కర్, పుల్యాలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పండువగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం.

*ముస్తాబాద్ ఏప్రిల్ 06 ప్రభాత వార్త*



రాజన్న సిరిసిల్ల జిల్లా : ముస్తాబాద్ మండలం కేంద్రంలోనీ ఆదివారం నాడు మంగళగడ్డ వీరఆంజనేయ స్వామి గుడి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవం గా నిర్వహించారు. కళ్యాణోత్సవంలో భాగంగా ఉదయం స్వామివారికి అభిషేకం,ఎదుర్కోళ్లు నిర్వహించారు.స్వామివారికి పట్టు వస్త్రాలు.తలంబ్రాలను ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకొచ్చారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చ్లు, బాజా బజంత్రీలతో రామచంద్రస్వామి కళ్యాణం జరిపించారు. భక్తు అధిక సంఖ్యలో పాల్గొని ఒడి బియ్యం సమర్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మండల ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీ నాయకులు పాల్గొని దేవుని ప్రార్థించారు.

## గ్రామ అభివృద్ధితో ఊరు రుణం తీర్చుకునే అవకాశం!

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాభివృద్ధి చేసి ఊరు రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. ఆదివారము గంబీరావుపేట మండలం శ్రీ గాధ గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామస్తులతో కలిసి హైమాస్ లైట్స్ ప్రారంభోత్సవం తో పాటు బోరుబావులను వేసేందుకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ అధినాయకత్వం నా మీద గౌరవంతో నేను మాట చెప్పితే వింటారన్నారు. గ్రామంలో ప్రతి కుటుంబానికి ప్రతి వ్యక్తికి ఈ మూడున్నర సంవత్సరాలలో తప్పకుండా మేలు జరుగుతదన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో చేస్తానన్న పనులు చేయక ప్రజలతో బొంకి బొంకి దమ్ముకొచ్చిందన్నారు. అభివృద్ధి పనులకు నిధులు ఇస్తానని, రాష్ట్రవ్యాప్త పదవి ఇస్తానని టిఆర్ఎస్ అధినాయకత్వం మోసం చేసిందని ఆరోపించారు. సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం వచ్చిందని తెలిపారు. గత టిఆర్ఎస్ హయాంలో గత ఆరు సంవత్సరాలుగా ఇస్తానన్న రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, కొత్త పెన్షన్స్ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏవైతే ప్రజలకు చేస్తానని చెప్పిందో అవి తప్పకుండా చేసి చూపిస్తుందన్నారు. కొందరు ఇప్పుడే చెవిలో పువ్వులు పెట్టి మభ్యపెడుతున్నారని వాళ్లను నమ్ముకుంటే మొదటికే మోసం వస్తుందని నన్ను నమ్ముకుంటే ఎప్పటికీ మేలు జరుగుతుందని పేర్కొన్నారు. మూడున్నర సంవత్సరాలలో ఈ ప్రాంతానికి కావాల్సిన అన్ని అభివృద్ధి పనులు చేసి తీరుతానని పేర్కొన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ కత్తుల బాబు, మాజీ ఉపసర్పంచ్ ఆకారం కాశి, ఏఎంసీ డైరెక్టర్ కల్వకుంట్ల లక్ష్మణరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బందెల రాజు, నాయకులు వేముల శ్రీనివాస్ గౌడ్, ఆకారం కార్తీక్, కాశా గౌడ్ , తొండ్లస్వామి, తొండ్ల నరసింహులు, పర్స శ్రీనివాస్, గౌరనేని భగవంత రావు, పేరాల రాజు, బందెల స్టీఫెన్, కల్వకుంట్ల మోహన్ రావు లతోపాటు పలువురు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లుపై ప్రభుత్వం రాజకీయాలు చేయడం తగదు...

*ముస్తాబాద్ ఏప్రిల్ 06 ప్రభాత వార్త*



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి మాట్లాడుతూ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన తర్వాత వెంటనే గవర్నర్ ఆమోదం పొందాలి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం జీవో కూడా విడుదల చేయాలి ఆ తర్వాత దీని సమగ్ర నివేదిక కేంద్రానికి పంపాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను చేయలేదు. ఇది చేయకుండానే ఢిల్లీలో కార్యక్రమం చేపట్టి అందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందినటువంటి కొంతమంది ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొని ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలంటున్నారు. తెలంగాణ గవర్నర్ ఆమోదం పొందని బీసీ బిల్లుకు ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అన్నారు. ఆ బిల్లు పార్లమెంట్ లో ఎలా ఆమోదం పొందుతుందని ప్రశ్నించారు? ఇది తెలంగాణ బీసీలను మోసం చేస్తూ కాలయాపన చేసి బీసీ ఓట్లను దండుకునే ప్రయత్నం లాగా కనబడుతుందని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు చేయడంలో భిన్నభిప్రాయాలు ఉన్నందున ప్రభుత్వంలో ఉన్నటువంటి బీసీ నాయకత్వం సీఎం రేవంత్ రెడ్డి బీసీ సంఘాల నాయకులతో, న్యాయనిపుణులతో, చర్చించి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎందుకంటే ఇందులో రెండు బిల్లులు ఉన్నందున ఒక బిల్లుకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల శాతం నిర్ణయించే అధికారం రాజ్యాంగంలోని 246 డి6 ప్రకారం రాష్ట్రానికి ఇచ్చారు. జనాభా లెక్కలు అసెంబ్లీలో బిల్లు ఉన్నది కాబట్టి దీనిని వెంటనే అమలు చేయవచ్చు. ఇంకా విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ల విషయంలో రాజ్యాంగ సవరణ చేసే అవకాశం కూడా ఉండవచ్చు. గతంలో తమిళనాడులో రిజర్వేషన్లు పెంచినప్పుడు బిల్లులు పాస్ చేయడానికి చట్టాలు చేసినప్పుడు మొదట జీవోలు జారీ చేసి ఉద్యోగాలు భర్తీ చేశారు. తర్వాత కొందరు కోర్టుకు పోయినప్పుడు సుప్రీంకోర్టు రిజర్వేషన్లు కొట్టివేస్తే అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి సవరణ చేసింది. కాబట్టి తమిళనాడు ప్రభుత్వాలు గతంలో అనుసరించిన విధాన ప్రక్రియను నిపుణులతో చర్చించి అవసరమైతే ఆ విధానాన్ని పాటించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రానికి పంపి చేతులు దులుపుకున్నట్టు కాకుండా ఆ ప్రక్రియ పూర్తిగా జరిగే విధంగా చూడాలి. ఇందుకోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కంచం నర్సింలు, విశ్వనాథం అనీల్, మల్లెపూల సాయికృష్ణ, మేర నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## కల్యాణం..కమనీయం

### -పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



కల్యాణం..కమనీయం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో అంగ రంగ వైభవోపేతంగా జరిగింది. వేద బ్రాహ్మణల మంత్రోచ్ఛరణలతో ఆలయ ఆవరణలోని కల్యాణ మట్టపంలో స్వామివారి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా అత్యంత వైభవంగా నిర్వహించారు. భద్రాచలం తరహాలో నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. కల్యాణ మహోత్సవ అనంతరం స్వామివారికి కట్నకానుకలతో పాటు మంగళహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. కల్యాణ మహోత్సవం పురస్కరించుకుని అన్నదాన వితరణ చేసి, భక్తులకు లడ్డు ప్రసాదాలు అందచేశారు. కల్యాణ మహోత్సవంలో పీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం సతీ సమేతంగా పాల్గొని కల్యాణ మంత్రోచ్ఛరణ చేశారు. ఆలయ అర్చకులు కృష్ణమాచారి, సుదర్శనాచారి, గ్రామ పురోహితులు రాచర్ల పార్ధ సారధిశర్మ,వేణు,వెంకన్న,శివ,విద్యాసాగర్‌లు కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో రాములోరి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.

## ఆలయ అభివృద్ధికి కృషి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



ఎంతో విశిష్టత గల శ్రీ వీరాంజనేయ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తాన ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఆదివారం గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట శ్రీ వీరాంజనేయ స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కమలాకర్ శర్మ, అజయ్ శర్మ వీరికి వేదోక్త ఆశీర్వచనం ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కై రూ. 51 వేలు విరాళంగా అందించారు. ఉమ్మడి జిల్లాలో మల్లారెడ్డిపేట అంజనేయస్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. ఎంతో చారిత్రక వైభవం కలిగిన ఈ దేవాలయం గత పాలకుల నిరక్ష ్యంలో మూలంగా ఎలాంటి అభివృద్ధి నోచకుండా నిరక్ష్యానికి గురైందన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లి, ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించే విధంగా కృషి చేస్తానని వెల్లడించారు. కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సంకెపల్లి సుధాకర్ శర్మ, ఏఎంసీ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మణిదీప్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, రాచర్ల వెంకట్, అనుప వెంకటేష్, పత్తేం ఆంజనేయులు, వడ్ల ఆంజనేయులు, వడ్ల శ్రీనివాస్, కమ్మరి కేశవులు,కొమ్ము చంద్రం, పాతూరి రాజీ రెడ్డి, రమేష్ రెడ్డి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హిందువులు పరమ పవిత్రంగా భావించే శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం హుజురాబాద్ పట్టణంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించుకున్నారు. హుజురాబాద్ పట్టణంలోని శ్రీ సీతారామకృష్ణాలయ ఆవరణలో, హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల పాటిమీద ఆంజనేయ స్వామి, సరస్వతి ఆలయ ప్రాంగణంలో, విద్యానగర్ లో, బుడగ జంగాల కాలనీలో వేద పండితులు, ఆచార్యుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు. రామాలయ పరిసర ప్రాంతంలో జరిగిన కళ్యాణంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ క్యాస చక్రధర్ దంపతులు, పాటిమీద ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో ఎస్పిఆర్ పాఠశాల అధినేత జగన్ దంపతులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ దంపతులు కళ్యాణాన్ని దగ్గరుండి జరిపించారు. చెరుకుపల్లి శ్రీధర్ ఆచార్యులు, సంజయ్ చారి, నిఖిలాచారి, రామాచారి శ్రీరామ కళ్యాణ మహోత్సవాన్ని హిందూ సాంప్రదాయ ప్రకారం శాస్త్రోత్కంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిఖిలాచార్యులు శ్రీ రామ కళ్యాణం పూర్వపరాలను అత్యంత విశేషణాలతో కూడి భక్తులకు వివరించారు. పాటిమీద ఆంజనేయస్వామి దేవాలయం వద్ద వేద పండితులు తిరునగరి తిరుమలేష్ అయ్యగారు, కుర్చీ ప్రదీప్ శర్మ తదితరులు కళ్యాణ మహోత్సవాన్ని అధ్యంతం భక్తి భావంతో నిర్వహించారు. హుజురాబాద్ తో పాటు తుమ్మనపల్లి, సింగాపూర్, రంగాపూర్, కందుగుల, చెల్పూర్ తో పాటు పలు గ్రామాల్లో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.





## కమలాపూర్ లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో, ఉప్పల్ లో కమలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ బిజెపి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6వ తేదీన అటల్ బిహారీ వాజ్‌పేయి, అద్వాని ఇద్దరు కలిసి భారతీయ జనతా పార్టీని స్థాపించడం జరిగిందని, రెండు ఎంపి సీట్లతో మొదలైన బిజెపి ప్రస్థానం నేడు పార్లమెంటులో 300 పై చిలుకు స్థానాలు గెలుచుకుని బలమైన శక్తిగా ఎదిగిందని అన్నారు. అనేక రాష్ట్రాల్లో అధికారంలో ఉందని, రేపు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బిజెపినే ప్రత్యామ్నాయంగా గుర్తించి పార్లమెంటు ఎన్నికల్లో 8 స్థానాల్లో ఎంపిలను గెలిపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వలిగే సాంబరావు, తోట సురేష్, భూపతి ప్రవీణ్, బండి కోటేశ్వర్, ఎలిమి మహాజన్, ఇనుగాల రత్నాకర్, కనుకుంట్ల అరవింద్, భోగి బిక్షపతి, తాడేం రాజేందర్ జెట్టి, సారంగపాణి, పాక కుమారస్వామి, బండి సంపత్, తూర్పటి భాస్కర్, బండి వినయ్ సాగర్, డాక్టర్ సాంబయ్య, పోలోజు రాజేశం, మోటం మొగిలి, కొండమీది బిక్షపతి, మార్గం చైతన్య, శనిగరం సంపత్, రాజయ్య, వీరన్న, పుల్ల సంజీవ్, వెంగళ సాయి, చెలిమల్ల రంజిత్, హరీష్, పుస్కూరి రాంబాబు, కుమారస్వామి, పసునూటి రాణా ప్రతాప్, బండి సురేష్, రావుల ఆకాష్, గుర్రం సురేష్, నరిగే ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి ఆవిర్భావ వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలో ఆదివారం బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ ఆవిర్భావంను పురస్కరించుకొని పలువురు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ దేశంలో సాధించిన విజయాలను వివరించారు. రాబోయే కాలం బిజెపిదేనని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, నాయకులు గంగిశెట్టి రాజు, పైళ్ల వెంకటరెడ్డి, నల్ల సుమన్, గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, అంకటి వాసు, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, యల్లా సంజీవరెడ్డి, పోతుల సంజీవ్, కొలిపాక వెంకటేష్, ఎంసాని శశిధర్, కొలిపాక శ్రీనివాస్, కొడిమ్యాల పవన్, బొరగాల సారయ్య, గంట సంపత్, నరేండ్ల ప్రవీణ్, మునిగంటి నాగరాజు, మొలుగురి నాగరాజు, ఆవుల సదయ్య, గుర్రం సంతోష్, తాళ్లపల్లి హరీష్, పల్లె వీరయ్య, శ్రీనివాస్, కెక్కెర్ల రేణుక, గూడూరి రాంరెడ్డి, యాట రాజేష్, కన్నా, గరిగే శివకృష్ణ , అభి తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి మొదలయిన శ్రీ సీతారామస్వామి బ్రహ్మోత్సవాలు

**-శ్రీరామనవమితో మొదలుకొని తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు**

**-రంగు రంగుల విధ్యుథీపాలతో అలంకరించిన ఆలయం**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుండి మొదలయ్యాయి. ఆదివారం శ్రీరామ నవమిన జరిగే శ్రీ సీతారామస్వామి కల్యాణ మహోత్సవం నుండి మొదలుకొని తొమ్మిది రోజుల పాటు ఆలమ బ్రహ్మోత్స ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. ప్రతి ఏటా మాదిరిగానే జరిగే బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయం రంగురంగులతో ముస్తాబయింది. గ్రామానికి కేంద్ర బిందువుగా ఉన్న శ్రీ సీతారామస్వామి ఆలయం కాకతీయ కాలంలోని కాకతీయ రాజులలో చివరి రాజయిన శ్రీ ప్రతాప రుద్రుడు ఆలయాన్ని నిర్మించినట్లుగా ప్రతీతి. కొంత కాలానికి నిజాం నవాబుల పరిపాలనలో కాకతీయ సామ్రాజ్యాన్ని కొన్ని సంస్థానాలుగా విభజించారు. ఆ సంస్థానములోని లింగన్నపేట సంస్థానం ఒక్కటి. లింగన్నపేట సంస్థానములో వెంకటరావు దేశాయ్ పరిపాలకుడిగా ఉండి ఆయన లింగన్నపేటలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు, మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి ఆలయంను అభివృద్ధి చేశారు. ఆలయంలో పూజ నీటి కొరకు ఆలయ సమీపంలో వెంకటాద్రి చెరువును నిర్మించినట్లుగా పూర్వీకులు చెబుతుంటారు. శ్రీ సీతారామస్వామి ఆలయం దాదాపు క్రీశ. 1333 సంవత్సరంలో నిర్మించినట్లుగా దేవాలయంలోని గంటపై చెక్కబడిన తెలుగు అంకెల ఆధారంగా తెలుస్తుంది. ఆకాలంలో నిర్మించబడిన ఆలయంలో మూల విగ్రహా ప్రతిష్ఠకు ముందు నందదీపం ప్రతిష్ఠించారు.

**నందదీపం విశిష్ఠత;** ఆలయంలో నందదీపానికి ఎంతో విషిష్ఠత కల్గిఉంది. నందదీప ప్రతిష్ఠా అనంతరం మూల విగ్రహాముల ప్రతిష్ఠ మరియు ధ్వజస్తంభ ప్రతిష్ఠలు జరిగాయి. నందదీపం ప్రతిష్ఠించినప్పటి నుండి నేటి వరకు వెలుగుతుండడం గ్రామ ప్రజలకు ధన, ధాన్యం సమృద్ధిగా కలిగి ఆయురారోగ్య ఐశ్వర్యాలతో గ్రామం విలసిల్లుతుందని గ్రామ ప్రజల ప్రగాఢ విశ్వాసం.

**మూల విగ్రహాల విశిష్ఠత;** ఆలయంలోని మూల విగ్రహాలు భద్రాచల రామాలయం వలే ఉంటాయని ప్రతీతి. నల్లరాతి విగ్రహామూర్తుల యొక్క మకర తోరణము దశవతారములతో చెక్కబడింది. ఈ విగ్రహాములు నునుపుగాను నల్లని రాయితో అతి సుందరముగాను ఆభరణములతో సహా చెక్కబడినట్లు అగుపిస్తుంది. ఆలయంలోని విగ్రహాములు పట్టాభిషేక ఘట్టంలో మాదిరిగా కుడి ప్రక్కన లక్ష్మణస్వామి, ఎడమ ప్రక్కన సీతాదేవి సమేతంగా కూర్చోని సమస్త ప్రజలకు అభయహస్తం అందిస్తూ దర్శనమిస్తారు. పంచ లోహాలతో చెక్కబడిన ఉత్సవ మూర్తులు బ్రహ్మోత్సవాలలో ఊరేగిస్తారు.

**కల్యాణ మంటపము;** గర్భగుడి ముందు కల్యాణ మంటపము 16 స్తంభాలతో చతురస్రాకారంలో సుందరంగా రాతితో నిర్మింపబడింది. ప్రతి సంవత్సరం భద్రాచలంలో జరిగే విధంగా అదే సమయంలో శ్రీ సీతారామస్వామి కల్యాణం మంటపంలో అత్యంత వైభవోపేతంగా జరుగుతుంది. ఇంతటి పెద్ద కల్యాణ మండపం జిల్లాలోనే ఎక్కడ కానరాదు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమితో మొదలుకొని బ్రహ్మోత్సవాలు తొమ్మిది రోజుల పాటు నిర్వహించబడుతాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు వివిధ వాహనములపై పురవీధుల గుండా ఊరేగింపబడుతారు. ఆలయంలో స్వామి వారిని పల్లకి సేవ, నిత్యసేవ, గరుఢసేవ, మరియు ఐదు అంతస్థుల రథంపై ఊరేగింపు నిర్వహించబడుతాయి. సోమవారం నుండి మొదలయ్యే స్వామి వారి బ్రహ్మోత్సవాల మొదటి రోజు స్వామివారిని అశ్వవాహనం, రెండవ రోజు గజ వాహనం మూడవ రోజు సూర్యప్రభ వాహనం, నల్గవరోజు శేషవాహనం, ఐదవ రోజు హనుమత్‌వాహనం, ఆరవ రోజు పొన్నచెట్టు సేవపై, ఏడవ రోజు గరుఢ వాహనంపై స్వామివారిని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తారు. ఎనమిదవ రోజు స్వామివారిని 5 అంతస్తుల రథముపై సీతారాంబజార్‌లోని పురవీధుల గుండా ఊరేంగింపు జరుపుతారు. తొమ్మిదవ రోజు సప్తవర్ణాలు, ఏకాంతసేవతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. బ్రహ్మోత్స వాలను పురస్కరించుకుని ఆలయాన్ని రంగురంగుల విద్యుధీపాలతో అలంకరించారు. ఎంతో విశిష్ఠత గల ఆలయ బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్నారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యం కల్గకుండా ఆలయ కమిటి చైర్మన్ మల్లుగారి నర్సాగౌడ్‌లతో పాటు ఆలయ కమిటి సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లు చేస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలకు పలు దుకాణాలు వెలసి గ్రామంలో జాతర సందడి నెలకొంది.





## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే....

**తిమ్మాపూర్, ప్రభాత వార్త**

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ అలుగునూర్, పొలంపల్లి గ్రామాల్లో శ్రీరామ నవమి సందర్భంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం లో మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీ రాముని చరిత మనకు నిత్యం ఆదర్శం కావాలన్నారు. భక్తి శ్రద్ధలతో జరిగే ఇలాంటి ఉత్సవాలు ప్రజల ఐక్యత ను, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని అయన పేర్కొన్నారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీస్సులు అందజేశారు



## శ్రీరామనవమి సందర్భంగా పట్టు వస్త్రాల సమర్పించిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి దంపతులు

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:**

నగరంలోని స్థానిక వావిలాల పల్లిలోని గుండు హనుమాన్ దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలకు ప్రముఖ విద్యావేత్త, విద్యారంగా మార్గదర్శకులు "అల్ఫోర్స్" డా.వి. నరేందర్ రెడ్డి సతిసమేతంగా ఆలయ కమిటీ సభ్యులకు స్వామివారి కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కాసర్ల మధుకర్ రెడ్డి ఉపాధ్యక్షుడు తుమ్మల రవీందర్ రెడ్డి ,సంపత్ రెడ్డి కిషన్ రావు శివకుమార్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎం రవీందర్ రెడ్డి, బి మహేందర్ రెడ్డి, సంజీవరావు, మునీందర్, రాంచందర్ రెడ్డి, మాధవరెడ్డి వెంకటేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ భూమా గౌడ్ వీర దేవేందర్ పటేల్ , డాక్టర్ కిరణ్ , డాక్టర్ రాజిరెడ్డి, టి రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు..



## కొత్తపల్లి రామాలయంలో మజ్జిగ పంపిణీ చేసిన విఎన్ఆర్ ఫౌండేషన్

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక కొత్తపల్లి (హవేలీ) లోని రామాలయంలో నిర్వహింపబడే సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తుల సౌకర్యార్థమై "అల్ఫోర్స్" డా.వి. నరేందర్ రెడ్డి , విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాభావానికి మారుపేరైన సీతారామచంద్రస్వామిని ప్రతి ఒక్కరు స్మరించుకుని స్వామివారి యొక్క అడుగుజాడల్లో నడిచి ధర్మ పరిపాలనకు చేయూతనిచ్చి ప్రజల శ్రేయస్సు కొరకు అనునిత్యం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండ గోపాల్ రెడ్డి ,చింతల శ్రీనివాసరెడ్డి సంధి తిరుపతిరెడ్డి, ,సుంకే సత్యం, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు .



## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని లక్షీ ్మపూర్ గ్రామంలో ఆదివారం బిజెపి 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరాచారి, మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి పాల్గొని బిజెపి జెండా ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. అటల్ జి ,అద్వానీజీ ఆశయాలతో నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని కొనియాడారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ సారథ్యంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా మండల కార్యదర్శి బండారి హరీష్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు రాపాక జగన్, పోలింగ్ బూత్ అధ్యక్షులు ఉప్పు సాయినితీష్ పటేల్, రాపాక లక్ష ్మణ్, వెల్ది పోలింగ్ బూత్ అధ్యక్షులు నగునూరి ప్రవీణ్, నాయకులు పెంట రమేష్, ఎడ్ల రవీందర్, ఉప్పు రవీందర్, గుండేటి లక్షీ ్మనారాయణ,వీర్ల మహేష్,పిట్టల సురేష్ చుక్క మహేష్, రాపాక ప్రశాంత్, సుంక ఉదయ్ కుమార్, ఎల్లయ్య,సారయ్య, అశోక్, విటల్, కుమార్, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్..

**మానకొండూర్, ప్రభాతవార్త :**

శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల దేవాలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. మండలంలోని మానకొండూర్, వెల్ది, లింగాపూర్, లక్షీ ్మపూర్, వేగురుపల్లి, పచ్చునూర్, అన్నారం, గట్టుదుద్దనపల్లి, చెంజర్ల, గంగిపల్లి, కొండ పలకల పలు గ్రామాలలోని దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేపట్టి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. రాములోరి కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు పలు గ్రామాలలోని భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో దేవాలయానికి చేరుకొని మొక్కలు చెల్లించుకున్నారు. మానకొండూరులో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు.



# కరీంనగర్ వార్త

## శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం

**శంకరపట్నం ప్రభాతవార్త:**

మండలంలోని కొత్తగట్టు కేశవపట్నం తాడికల్ వివిధ గ్రామాలలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు తాడికల్ గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో అర్చకులు రమేష్ శర్మ ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ మహోత్సవం తొలగించేందుకు ఆయా గ్రామాల్లో భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో దేవాలయాలు చేరుకొని మోక్కులు చెల్లించుకున్నారు.



## వీణవంక మండలంలో వైభవంగా సీతారాముల కళ్యాణం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని పోతిరెడ్డి పల్లి, హిమ్మత్ నగర్, కొండపాక, రామకృష్ణపూర్, చల్లూరు, కొర్కల్ గ్రామాల్లో ఆదివారం సీతారాముల కళ్యాణము వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణాలకు పోతిరెడ్డిపల్లి డాక్టర్ పరిపాటి రూప శరత్ రెడ్డి లు పట్టు వస్త్రాలు తలంబ్రాలు, పరిపాటి శోభ లక్ష్మారెడ్డి, రజిత పవన్ రెడ్డి లు పుస్తే మట్టెలు, హిమ్మత్ నగర్ లో మాజీ ఎంపీటీసీ నల్ల మమత తిరుపతి రెడ్డి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకరాగా, సీడ్స్ ఆర్గనైజర్ జడల శ్రీకాంత్ పుస్తె మస్తెలు, అదే విధంగా కొండపాక, రామకృష్ణ పూర్, చల్లూరు, కొర్కల్ గ్రామాల్లో ఆలయ కమిటి ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకరావడముతో వందలాది భక్తుల నడుమ భాజాభజంత్రీలతో వేద పండితులు మంత్రోచ్చారణలతో చూడ ముచ్చటగా కళ్యాణము అంగరంగ వైభవంగా జరిగింది. అలాగే సీతారాముల కల్యాణాన్ని పురస్కరించుకొని మండలంలోని హిమ్మత్ నగర్ ఆలయ కమిటి ఆధ్వర్యంలో, కొండపాకలో దాట్ల సమ్మయ్య, దాట్ల వీరస్వామి, కొర్కల్ లో సీడ్ ఆర్గనైజర్ అంబాల కిరణ్ ఆధ్వర్యంలో, రామకృష్ణ పూర్ లో గొట్టే రాజయ్య ఆధ్వర్యంలో, చల్లూరు గ్రామాల్లో ప్రన్నానంజనేయ స్వామి ఆధ్వర్యంలో మహా అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో సీడ్స్ ఆర్గనైజర్ జడల శ్రీకాంత్, వూకంటి రమణా రెడ్డి, ఏలే కుమార స్వామి, ఏదెళ్ళి శ్రీనివాస్ రెడ్డి, ఏలే మధుసూదన్, సాయిరెడ్డి తో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం

**శంకరపట్నం ప్రభాతవార్త:**

మండలంలోని కొత్తగట్టు కేశవపట్నం తాడికల్ వివిధ గ్రామాలలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు తాడికల్ గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో అర్చకులు రమేష్ శర్మ ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ మహోత్సవం తొలగించేందుకు ఆయా గ్రామాల్లో భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో దేవాలయాలు చేరుకొని మోక్కులు చెల్లించుకున్నారు.



## బిసి లకు ప్రత్యేక అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలి

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

దేశంలో, రాష్ట్రంలో బిసిలకు ప్రత్యేక అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలు కేటాయించాలని బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రత్యేక బిసి రిజర్వేషన్లు అమలు చేసి బిసి అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గాలు ప్రవేశపెట్టాలని కేటాయించాలని కోరారు. దేశంలో ఎన్నో సంవత్సరాలుగా రాజకీయ పోరాటంలో బిసిలు వెనుకబడ్డారని అన్నారు. బిసిలకు సామాజిక న్యాయం జరగాలంటే పూర్తిస్థాయిలో అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గాలు అమలు చేసినప్పుడే పూర్తి స్థాయిలో సామాజిక వర్గంకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి నాయకులు పాల్గొన్నారు.

## నీలోజిపల్లిలో ఘనంగా సీతారాముల కళ్యాణం

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో సీతారామ ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా ఘనంగా కళ్యాణ వేడుకలు జరిగాయి. ఈ



సందర్భంగా పట్టు వస్త్రాలను ఊరడి మోహన్, గుండా తిరుపతి గౌడ్ సమర్పించగా కళ్యాణం అత్యంత కమనీయం... రమణీయంగా జరిగింది. అనంతరం సాయంత్రం వేళ పెద్ద ఎత్తున సీతారాముల ఊరేగింపు నిర్వహించగా పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని పోతిరెడ్డిపల్లి, పలు గ్రామాల్లో ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కాగా పలు గ్రామాల్లో బూత్ అధ్యక్షులు పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నర్సింహా రాజు, రమేష్, శ్రీనివాస్, తిప్పని సమ్మయ్య, ఉడుత కుమార్, హరీష్ రెడ్డి, రాపర్తి సతీష్, మొండయ్య, బూత్ అధ్యక్షులు ఓదెలు, అరవింద్ తో పాటు గ్రామ నేతలు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన సునికాని మల్లేశం ఇటీవల రోడ్డు



ప్రమాదంలో మృతి చెందారు. మల్లేశం మృతి చెందడంతో భార్య, ఇద్దరు పిల్లలు ఆధారం కోల్పోగా సంగాలు మానవత్వంతో స్పందించి ఆదివారం మాజీ సర్పంచ్ సాంబ లక్ష్మిరాజం తన వంతుగా రూ. 5 వేలను ఆర్థిక సాయంగా అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ అధ్వర్యంలో బోయినిపల్లి మండల కేంద్రంలో బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ దేశ స్వాభిమానం, సంస్కృతి, సేవా భావన, అభివృద్ధి మార్గంలో అడుగులు



వేసిన ఒక మహానాయకత్వ ఉద్యమానికి పుట్టినరోజు అని తెలిపారు. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ అనే మూల సూత్రంతో, బిజెపి నాడు ప్రారంభమై, నేడు ప్రపంచం గర్వించే నరేంద్రమోడీ లాంటి అనేక మంది వ్యక్తులు నాయకత్వాన్ని దేశానికి అందిస్తూ ముందుకు సాగుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నర్సింహచారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవిందర్ రెడ్డి, నాయకులు కిరణ్ రాజూరి, బూత్ అధ్యక్షులు మెరుపుల గంగాధర్ గౌడ్, అనిల్, విజేందర్ రెడ్డి, లక్ష్మిరాజం, ధర్మేంద్ర, నవీన్, సాయి భార్గవ్, రాజు, సంతోష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుజూరాబాద వార్త

## జమ్మికుంటలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

శ్రీరామ నవమి సందర్భంగా జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో, శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో, మారుతి నగర్ లో గల పంచముఖ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో జరిగిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు దంపతులు పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. పంచముఖ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) చైర్మన్ పొనగంటి సంపత్ శ్రీలత ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం జరిపించడం జరిగింది. కళ్యాణం అనంతరం భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీధర్ శర్మ, కిషోర్ శర్మలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరామ నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోమోగింది. మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, డాక్టర్ ఉడుగుల సురేష్, డాక్టర్ కాంశెట్టి కిషోర్, మర్రి అవినాష్, ఊడుగుల సంపత్, వట్టేపల్లి ప్రకాష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో బిజెపి పట్టణ కార్యాలయం ముందు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కొలకాని రాజు బిజెపి జెండా ఎగురవేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, ఆకుల రాజేందర్, కొలకాని రాజు మాట్లాడుతూ... 1980 ఏప్రిల్ 6వ తేదీన అటల్ బిహారీ వాజ్‌పేయి, అద్వాని ఇద్దరు కలిసి భారతీయ జనతా పార్టీని స్థాపించడం జరిగిందని, రెండు ఎంపి సీట్లతో మొదలైన బిజెపి ప్రస్థానం నేడు పార్లమెంటులో 300 పై చిలుకు స్థానాలు గెలుచుకుని బలమైన శక్తిగా ఎదిగిందని అన్నారు. అనేక రాష్ట్రాల్లో అధికారంలో ఉందని, రేపు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బిజెపినే ప్రత్యామ్నాయంగా గుర్తించి పార్లమెంటు ఎన్నికల్లో 8 స్థానాల్లో ఎంపిలను గెలిపించారని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట ప్రజలు, బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, రాజేష్ ఠాకూర్, దొంతుల రాజ్ కుమార్, పల్లెపు రవి, అప్పం మధు, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, మోడం రాజు, నిరుపరాణి, లక్ష్మి, కేశ స్వరూప, బచ్చు శివన్న, కొమ్ము అశోక్, రాకేష్ ఠాకూర్, రామస్వామి, కొండపర్తి ప్రవీణ్, ఉడుగుల మహేందర్, పొనగంటి రవి, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్, బురుగుపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

-- మడిపల్లిలో...

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో బిజెపి నాయకులు ఆదివారం భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రామిడి సురేందర్ రెడ్డి, నాయకులు ఎగ్గేటి హరీష్, బూత్ అధ్యక్షులు 207 పెద్దోజు రాజేష్, 208 నాగపురి విక్రమ్, 209 ఎగ్గటి శ్రీధర్, 210 మూగల మొగిలి, 211 కవిడే కుమారస్వామి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భారత్‌ను విశ్వ గురువుగా నిలబెట్టడమే లక్ష్యంగా పని చేస్తున్న బిజెపి

### బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



దేశ హితం కోసం పని చేస్తూ భారత్‌ను విశ్వ గురువుగా నిలబెట్టడమే లక్ష్యంగా బిజెపి పని చేస్తుందని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రామగుండం నియోజక వర్గంలో ఆదివారం ఘనంగా జరిగాయి. అంతర్గాం మండలంలో గాండ్ల ధర్మపురి, పాలకుర్తి మండలంలో మేరుగు నరేష్, ఎన్టీపీసీ మండలంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హన్మంత్ గౌడ్, జనగామ మండలంలో బల్మూరి అమరేందర్ రావు, గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో లక్ష్మీనగర్ మండల అధ్యక్షుడు కోడూరి రమేష్ ఆధ్వర్యంలో వేడుకలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం 2 ఎంపీ సీట్లతో ప్రారంభమై నేడు అజేయ శక్తిగా ఎదిగి ప్రపంచానికి దిశ నిర్దేశనం చేస్తూ ప్రపంచంలో అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని, గత 11సంవత్సరాల నుంచి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో అధికారంలో ఉంటూ ప్రజల ఆర్థిక పరిపూర్తి ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ప్రధాని మోడీ ఆలోచన విధానంతో నేడు కరోనా సమయంలో ఆపదలో దేశాన్ని రక్షించినా మహానేత అని, మేకిన్ ఇండియాతో అనేక మంది యువ పారిశ్రామిక వేత్తలను తయారు చేసిన ఘనత నరేంద్ర మోడీదేనని, దేశంలో జాతీయ రహదారుల విస్తరణతో ఆర్థిక అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నారని, విప్లవత్మాక సంస్కరణలతో జిడిపి రేటును పెంచారని, స్వతంత్రం వచ్చిన దగ్గర నుండి జటిలా సమస్య అయినా కాశ్మీర్ 370 ఆర్టికల్‌ని తన రాజకీయ చతురతతో పరిష్కరించారని, నిన్నటికి నిన్న వక్ఫ్ బిల్లుని పార్లమెంట్‌లో ఆమోదింపచేసి అందరి మన్నలను బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వానిదేనని, వాజపేయ్, అద్వానీ లాంటి మహా నాయకుల మార్గదర్శనంలో కార్యకర్తల నిబద్ధదతో పనిచేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండబోయిన భూమయ్య, కోమల మహేష్, పిడుగు కృష్ణ, గోగుల రవీందర్ రెడ్డి, జక్కుల నరహరి, పెండం సత్యనారాయణ, తడగొండ నర్సన్న, కుర్ర రాజేందర్, మచ్చ విశ్వాస్, బియ్యాల మహేందర్, మాదరబోయిన రాకేష్, హరీష్, గజ్జెల భాస్కర్, తిరుపతి, అందె రాజ్ కుమార్ చారి, గంగ రాజు, అపర్ణ, జక్కన్న బాలు, బూడిద హర్ష, నరేష్, బంగారి సునీల్, శనిగరం నాగరాజు, సుదమల్ల రమేష్, బుంగ మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం... రమణీయం శ్రీ సీతారాముల కల్యాణం

### శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవోపేతంగా రాములోరి కల్యాణం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవోపేతంగా శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవ వేడుకలకు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సింగరేణి ఆర్జీ 2 జిఎం వెంకటయ్య సతీమణి వనజా వెంకటయ్య, అఫీషియటింగ్ జిఎం లీలావతి రాముడు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు జగన్నాథ ఆచార్యులు శాస్త్రోక్తంగా శ్రీ సీతారాముల వారి కల్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. వర్క్ షాప్ ఎజిఎం ఎర్రన్న, సివిల్ డిజిఎం ధనుంజయ, వివిధ విభాగధిపతులేకాక అశేష జనవాహిని హాజరై స్వామివారి కల్యాణాన్ని కన్నులారా తిలకించారు. ఈ వేడుకలకు టూ టౌన్ పరిధిలోని పోలీసులు, ఆర్జీ 2 భద్రతా విభాగపు అధికారి షరీఫ్ మహ్మద్ పర్యవేక్షణలో భద్రతా ఏర్పాట్లు చేశారు. కల్యాణం



అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వనంలో అన్నదానం నిర్వహించారు.

# వారసత్వ రాజకీయాలకు చరమగీతం పాడిన నిప్పు కనిక బిజెపి

### ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



దేశ ధర్మం సిద్ధాంతమే ఊపిరిగా, నమ్ముకున్న జెండా కోసం ప్రాణ్కాలెనా అర్పించే కార్యకర్తలే తన బలంగా, దేశంలో వారసత్వ రాజకీయాలకు చరమగీతం పాడిన నిప్పు కనిక బిజెపి పార్టీ అని బిజెపి రాష్ట్ర నాయకులు బల్మూరి అమరేందర్ రావు, జిల్లా నాయకులు కోమల్ల మహేష్ అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని 32వ డివిజన్ ఎల్‌బి నగర్‌లో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా హ్యాజె జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా, దేశంలోని చిట్టచివరి పేదవారికి సైతం ప్రభుత్వ ఫలాలను అందించడమే ధ్యేయంగా, ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ పథకాలను డివిజన్ ప్రజలకు వివరించారు. శ్రీరామనవమిని పురస్కరించుకొని భక్తులకు ఎల్బీనగర్ పార్టీ ఆఫీస్ యందు మజ్జిగ పంపిణీ చేశారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకల మండల కన్వీనర్ బొద్దుపల్లి రంజిత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ కుమార్, జిల్లా సీనియర్ నాయకులు మచ్చ విశ్వాస్, కుర్ర రాజేందర్, కన్నూరి భాస్కర్, వడ్లకొండ ఆకాష్ గౌడ్, పూసల కృష్ణ, మామిడి రమేష్, మణికంఠ, మండల మోహన్, బొద్దుపల్లి భరత్, మండల రాకేష్, గులిగం ప్రణయ్, సాగర్ల తేజ, బండి విష్ణు, కంచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రమణీయంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని దేవాలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గంగారం గ్రామపంచాయతీ ఉష అన్న పల్లి గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి దేవాలయం, లో సీతారాముల కళ్యాణం ఘనంగా కన్నుల పండుగగా వైభవంగా అర్చకులు వేద మంత్రోచ్ఛ రణాల మధ్యన ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే మహిళలు భక్తులతో ఆలయాలు కిటకిటలాడాలి. కళ్యాణ సమయానికి భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకొని సీతారాముల కల్యాణాన్ని కల్లారా చూసి తరించారు. అనంతరం ఆయా గ్రామాలలోని కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యకు ఆహ్వానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని ఓసిపి 5 వద్ద ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహా ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని బిసి ఉద్యమ నేత, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యనును బిసి లైసన్ ఆఫీసర్ పెరుమాల్ల శ్రీనివాస్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి బిసి అసోసియేషన్ నాయకులు కైలాసకోటి శ్రీనివాస్, జెల్ల గజేందర్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## కన్నుల పండుగగా ఘనంగా సీతారాముల కళ్యాణ వేడుకలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని దేవాలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పెరిగిద్ద ఆంజనేయ స్వామి దేవాలయం, శాస్త్రి నగర్ లోని అభయాంజనేయ స్వామి దేవాలయములో సీతారాముల కళ్యాణం ఘనంగా కన్నుల పండుగగా వైభవంగా అర్చకులు వేద మంత్రోచ్ఛ రణాల మధ్యన ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే మహిళలు భక్తులతో ఆలయాలు కిటకిటలాడాలి. కళ్యాణ సమయానికి భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకొని సీతారాముల కల్యాణాన్ని కల్లారా చూసి తరించారు. శాస్త్రి నగర్ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మాజీ సర్పంచ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి పద్మ మహేందర్ ల ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెరిగిద్ద దేవాలయంలో గ్రంధాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మిను పాల ప్రకాష్ రావు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ ్మ, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కుమార్ కిషోర్, మేర్గు వెంకటేష్, తుమ్మ రాములు, గందె రాజు, బండ గోపాల్, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి దీవెనలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



రాములోరి దీవెనలతో పెద్దపెల్లి నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామరావు అన్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని ఐతరాజుపల్లి, గర్రెపల్లి , బొంతకుంటపల్లి గ్రామాల్లోని రామాలయలల్లో శ్రీ సీతరామస్వామి వారి కళ్యాణ వేడుకలను తిలకించి ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు కు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ నగర్‌లో చలివేంద్రం ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని రమేష్ నగర్ చౌరస్తాలోని ఆటో స్టాండ్ వద్ద నారద సురేంద్ర రావు ప్రతిభ రాణి స్మారకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నారదాసు సురేందర్ రావు కుమారులు, రమేష్ నగర్ ఆటో యూనియన్ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి 45వ అవిర్భావ దినోత్సవ వేడుకలు

చొప్పదండి ప్రభాత వార్త:



భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకుని బిజెపి చొప్పదండి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తాలో జెండా ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూఅంత్యోదయ సిద్ధాంతంతో ఏర్పడిన భారతీయ జనతా పార్టీ ఈరోజు ప్రపంచంలో అత్యధిక సభ్యత్వాలు కలిగి అతిపెద్ద పార్టీగా అవతరించిందని, అటల్ జీ, అద్వానీజీ లాంటి ఎందరో నాయకుల త్యాగ ఫలితమే ఈరోజు దేశంలో 25 రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉండి ప్రపంచంలోనే భారతదేశాన్ని విశ్వ గురువు మార్చే ప్రక్రియలో శ్రీ నరేంద్ర మోడీ గారి ఆలోచన విధానంతో కార్యకర్తలందరూ కృషి చేయాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్, నాయకులు బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేష్, గుండేటి శివశంకర్, తాడూరి రామకృష్ణ, శివకృష్ణ, జిట్ట కుమార్, చల్ల అనూష్, అనుకారి సాయికృష్ణ, వడ్లూరి సుధాకర్, గుర్రం సమర్, సిరిపురం గంగారాం,కోటగిరి ప్రశాంత్, గంగు సంపత్, పుదరి మధు, తాటిపెల్లి సంతోష్, అఖిల్, బొడిగే ఆదిత్య, వేణు, రాజు తదితరులు ఉన్నారు.

# ముందస్తు ప్రణాళికతో రాణిస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**విద్యాదారి పాఠశాల వ్యవస్థాపకులు**

**జువ్వాడి వెంకటేశ్వరరావు**

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:

విద్యార్థులు ముందస్తు ప్రణాళికతో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కరీంనగర్ నగరంలోని వావిలాలపల్లిలోని విద్యాధరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల వ్యవస్థాపకులు జువ్వాడి వెంకటేశ్వరరావు అన్నారు ఈ మేరకు ఉడాన్ టూ కే 25 పాఠశాల వార్షికోత్స వం సందర్భంగా ఆయన పూర్వ విద్యార్థి ఢిల్లీ సిటిఓ రామకృష్ణతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొనిమాట్లాడారు. విద్యార్థులను చదువుకే అంకితం చేయకుండా అన్ని రంగాలలో మంచి ప్రతిభ కనబరిచేలా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్నామని తెలిపారు తమ విద్యార్థులు ఎందరో ఉన్నత శిఖరాలలో ఉన్నారని పూర్వ విద్యార్థులను గుర్తు చేశారు ఈ సందర్భంగా ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మేచినేని వనజ అశోక్ రావు గంట కళ్యాణి శ్రీనివాస్ విద్యా దారి పాఠశాల డైరెక్టర్ జువ్వాడి మోనిక హరిచరణ్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

గంగాధర-ప్రభాత వార్త:



గంగాధర మండలం ఘర్షకుర్తి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్స వం పురస్కరించుకొని గ్రామంలోని ప్రతి బూత్ లో ఇంటి వద్ద బిజెపి నాయకులు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ దాసరి ఆంజనేయులు. జిల్లా నాయకులు శ్రీపతి చంద్రశేఖర్.ఆంజనేయులు బూత్ అధ్యక్షులు కత్తి లక్ష్మణ్ గౌడ్ , కొలీపాక తిరుపతి, రేణిగుంటశ్రీనివాస్. సుభాష్. వెంకటేష్ పాల్గొన్నారు

## ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్

చొప్పదండి ప్రభాతవార్త:



కలియుగ దైవం శ్రీ రాములోరి ఆశీస్సు లతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ఆకాంక్షి ంచారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని రామాలయంలో, మండల లోని చిట్యాలపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీరాముడి కరుణ కటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని ఆ శ్రీ రాముణ్ణి వేడుకుంటూ మొక్కుకున్నట్టు ఛైర్మెన్ ప్రకటలో తెలిపారు. వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాములవారి కళ్యాణానికి పుస్తెలు, మట్టేలు అందజేసిన యూత్ సభ్యులు

బీర్పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు కళ్యాణంలో భాగంగా తుంగుర్ గ్రామంలోని జై గణేష్ యూత్ సభ్యులు స్వామి వారి కళ్యాణార్థం పుస్తెలు, మట్టెలు అందజేసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా జై కేంద్రంలో మాట్లాడుతూ శ్రీ సీతారాముల కళ్యాణం లో భాగంగా సేవలో పాలు పంచుకోవడం తమ అదృష్టమని గతంలో కూడా పలు సేవా కార్యక్రమంలో పాల్గొన్నమని స్వామివారి కృప కటాక్షాలతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు పాల్గొంటామని తెలియజేశారు. రాములోరి కళ్యాణానికి పుస్తెల మట్టిలో అందజేసిన యూత్ సభ్యులను తుంగూరు గ్రామ ప్రజలు మాజీ ప్రజాప్రతినిధులు హనుమాన్ దీక్ష పరులు సన్మానించి అభినందించారు.

## మద్దుట్లలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్స వం బొమ్మన పరమేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా 315,316 బూత్ లలో పార్టీ జెండా ఆవిష్కరించారు, కేంద్రంలోని నరేంద్ర మోడీ హయాంలో చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు, కార్యక్రమంలో సంకుర్తి తిరుపతి, తుమ్మనపల్లి పురుషోత్తం, గోవర్ధన్, శ్రీనివాస్, మల్లేశం ,రఘు, అశోక్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయము నందు శ్రీ రామ నవమి పురస్కరాలు

పల్లకి సేవలో భక్తులు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



ఆదివారం శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయము నందు శ్రీ రామ నవమి పురస్కరించుకొని స్వామి వారికి పల్లకి సేవ చేసారు. సత్సంగము ముగిసిన అనంతరము పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ చైర్మన్ వడ్లగట్ట రాజన్న గారు నేతృత్వంలో వొడ్నాల శ్రీనివాస్ మరియు బారతాల రాజసాగర్ గార్ల సంధాన కర్తలుగా నిర్వహించారు. సత్సంగం ముగిసిన తర్వాత స్వామి హారతి తీర్థ ప్రసాదములు చేయనైనది. శ్రీ ధర్, వేణుగోపాల్ తదితరులు విచ్చేసినారు.

# చొప్పదండి వార్త



## సర్పంచ్ స్థానం ఎస్సీలకు కేటాయించాలని ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు వినతి

మల్యాల, ప్రభాతవార్త:

మల్యాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం ఎస్సీ లకు కేటాయించాలని గ్రామానికి చెందిన తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కటుకూరి మల్లేష్ ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ లు జగిత్యాల జిల్లాకు వచ్చిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యకు వినతిపత్రం అందజేశారు,మల్యాల గ్రామపంచాయతీ ఏర్పడిన నుండి ఎస్సీ వర్గానికి అవకాశం రాలేదని, రొటేషన్ పద్ధతిలో అన్ని గ్రామాలలో ఎస్సీ లకు రిజర్వేషన్ వర్తించినప్పటికీ మల్యాల పంచాయతీకి అవకాశం కలగలేదని వారు తెలిపారు, ఇప్పటికైనా రానున్న పంచాయతీ ఎన్నికల సందర్భంగా మల్యాల పంచాయతీని ఎస్సీ రిజర్వేషన్ స్థానంగా కేటాయించాలని, లేనియెడల లక్ష ్య సాధన కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని వారు పేర్కొన్నారు.


## కేంద్ర ప్రభుత్వ పథకాలను బూత్ స్థాయిలో వివరించాలి

మల్యాల, ప్రభాతవార్త:

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను గ్రామాలలో బూత్ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని మల్యాల మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం కోరారు, ఆదివారం మల్యాల మండలంలో బిజెపి 45వ ఆవిర్భావ దినోత్స వం పురస్కరించుకొని పార్టీ జెండాను ఆవిష్కరించారు, కేంద్రం రాష్ట్రానికి ఎన్నో సబ్సిడీలు అందిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పక్క తోవా పట్టిస్తూ తామే అందిస్తున్నామని ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని, బిజెపి కార్యకర్తలు కేంద్రం అందిస్తున్న పథకాలను ప్రజలకు బూత్ స్థాయిలో అవగాహన కల్పించేలా పాటుపడాలన్నారు,

## మల్యాల లో ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలంలో పలు ఆలయాలలో ఆదివారం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్స వాలను ఘనంగా నిర్వహించారు, మండల కేంద్రంలో ని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం తెలిపారు, అంతేకాకుండా స్థానిక శివాలయం వద్ద ప్రత్యేకించి ఏర్పాటు చేసిన వేదికపై శ్రీ సీతారాముల వారి వివాహ మహోత్స వాన్ని వైభవంగా జరిపారు, కళ్యాణ మహోత్స వాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు, అంతేకాకుండాఆది పెరమా ండ్ల ఆలయం, రాజారం లోని రాములవారి ఆలయంలో కూడా కల్యాణ మహోత్స వాలను ఘనంగా నిర్వహించారు.

## శ్రీరామనవమి సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లో గల పలు రామ ఆంజనేయ స్వామి ఆలయాల్లో శ్రీరామనవమి పురస్కరించుకొని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రజలంతా ఆయురారోగ్యా ఐశ్వ ర్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఆంజనేయస్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు

# రమణీయం... కమనీయం... సీతారాముల కల్యాణం

## - కన్నుల పండుగగా మల్కపేట శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణం

కొనరావుపేట, ప్రభాతవార్త.



రమణీయం... కమనీయం.. శ్రీ సీతారాముల కల్యాణం... కొనరావుపేట మండలం మల్కపేట

శ్రీ సీతారాముల ఆలయంలో స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు వరుణ్ అయ్యగారు, రామకృష్ణ అయ్యగార్లు వేదమంత్రాల సాక్షిగా విశ్వా వసు నామ సంవత్సరమున అభిజిత్ లగ్న సుముహూర్తమున 12:05 నిమిషాలకు ఎంతో చూడముచ్చటగా అంగరంగ వైభవంగా స్వామివారి కల్యానం జరుగగా, చుట్టూ పక్కల గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు ఆలయం వద్దకు చేరుకోగానే ఆలయమంతా శ్రీ రామ జంపతో మార్మోగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం మల్కపేట శ్రీ సీతారామాలయంలో ఆదివారం కల్యాణం కన్నుల విందుగా జరిగింది. ఈ కల్యాణ వేడుకకు ఆలయ వ్యవస్థాపకులు, మాజీ మంత్రి చల్మెడ ఆనంద రావు, వారి కుటుంబ సభ్యులైన చల్మెడ వెంకటేశ్వర రావు, బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహా రావు, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. కల్యాణ వేడుకలో జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ జడ్పి వైస్ చైర్మన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ప్యాక్స్ చైర్మన్ బండ నరసయ్య, మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు, హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు.

# కమనీయం ..రాములోరి కళ్యాణం



చందుర్తి,ఏప్రిల్ 6: ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని మూడపల్లి,జోగాపూర్, లింగంపేట,కట్టలింగంపేట,మల్యాల తదితర గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం ఆదివారం కన్నుల పండుగ రమణీయంగా జరిగింది. ఆదివారం ఉదయం 11:55గంటలకు అభిజిత్ లగ్న సుముహూర్తాన శ్రీ సీత రామచంద్రస్వామి వార్ల దివ్య కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు,వేడుకలను తిలకించేందుకు చుట్టూరా గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో రామనామ స్మరణలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. మర్రిగడ్డ, జోగాపూర్, లింగంపేట, కట్ట లింగంపేట గ్రామాల్లో నిర్వహించిన వేడుకలకు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, గోవిందరాజుల స్వామి ఆలయ శాశ్వత చైర్మన్ ఉప్పుగంటి గోవిందరావు,లు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం గ్రామాల పురవీధుల్లో రథోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నాగమ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం నాయకులు మ్యాకల ఎల్లయ్య, అమర బండ సాయి, గంట మల్లేశం, మద్దిరాల ప్రవీణ్,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చందుర్తి ఏప్రిల్ 6 ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద జెండా ఎగరవేశారు, ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు మొకేలే విజయేందర్ మాట్లాడుతూ నీతి నిబద్ధత క్రమశిక్షణ కు మారుపేరు భారతీయ జనతా పార్టీ మాత్రమే అన్నారు, ఎల్ కే అద్వానీ,వాజ్ పేయి, నరేంద్ర మోడీ లాంటి మహా నాయకులు కష్టపడి బిజెపి పార్టీని ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా మార్చారన్నారు, రెండు సీట్ల నుండి 300కు పైచేలు సీట్లు సాధించడం అంటే ప్రజల్లో ఈ పార్టీకి ఎంత అభిమానం ఉందో చెప్పవచ్చు అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి లు పెరుక గంగరాజు, మర్రి మల్లేశం, అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ పొంచెట్టి రాకేష్,నాయకులు చిలుముల హన్మయ్య చారి, పత్తిపాక శ్రీనివాస్,లోకోజు సతీష్ మట్కామ్ మల్లేశం, చింతకుంట సాగర్, పాటి సుధాకర్,రాజశేఖర్,చిర్రం తిరుపతి గాడికొప్పుల జీవన్, తిరుమల్ రెడ్డి, కమలాకర్ అయోధ్య పర్శరాములు,బోరుగాయ తిరుపతి పెరుక రంజిత్, సిరికొండ తిరుపతి, ముకేశ్, శ్రీకాంత్, రాజు నితీష్ శ్రవణ్ శేఖర్ పాల్గొన్నారు.

## కొనరావుపేటలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల అధ్యక్షుడు మిర్యాల్‌కర్ బాలాజీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ జెండా ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సెల్ మెంబర్ గుట్ట రామచంద్రం,బిజెపి ఉపాధ్యక్షులు చింతల శంకర్, పరశురాం, జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి జింక వెంకటి, బిజెవైఎం మండల అధ్యక్షులు జితేందర్, బిజెపి ఉపాధ్యక్షులు పొన్నం మహేష్, బిజెపి మహిళా మోర్చ అధ్యక్షురాలు తీగల జయశ్రీ, సీనియర్ నాయకులు మోత్కు మోహన్, అబ్బసాని రాములు, బోయిని నర్సయ్య, దుర్గం తిరుపతి, మల్లేశం, నువ్వుల భాస్కర్, కడార్ల వికాస్, మాదాసు రాజేష్, మల్లేశం, సుమన్, పరశురాం, కార్యవర్గ సభ్యుడు రాములు, సురేష్ రావు, శ్రీనివాస్, శంకర్, అనబోయిన అభి, విజయ్ తదితరులున్నారు.

## కల్యాణమైతే దేవాలయం మూసివేస్తారా...

కొనరావుపేట, ప్రభాతవార్త:



కొనరావుపేట మండలం మామిడిపల్లి కోదండ రామ స్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించిన కల్యాణోత్సవంలో భాగంగా కొండపై ఉన్న కోదండ రామస్వామి ఆలయానికి వెళ్లిన భక్తులకు ఆలయాన్ని అధికారులు మూసివేయడంతో కిందకు వచ్చి ఉత్సవ విగ్రహాలను దర్శించుకున్నారు. దీంతో ఇదేంటని అధికారులను ప్రశ్నిస్తే దేవాలయ తాళాలు తీశారని బిజెపి స్టేట్ కౌన్సెల్ మెంబర్ కృష్ణస్వామి తెలిపారు. వేములవాడ దత్తత దేవాలయమైన కోదండ రామస్వామి ఆలయంలో కల్యాణానికి భక్తులు అధికంగా వచ్చారని, కానీ అధికారుల నిర్లక్ష్యంతో స్వామివారిని దర్శించుకోవడానికి అనుమతి ఇవ్వకపోవడం సరైంది కాదని, 12గంటలకు సంబంధిత దేవాలయ ఇన్‌ఛార్జికు ఫోన్ ద్వారా తెలుపుగా, ఆయన వెంటనే గుడి తాళాలు తీశాడని, రాముని ఆలయాన్ని నిర్లక్ష్యం చేసిన వారిపై దేవాలయ ఈవో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ నాయకుల పాదయాత్ర

చందుర్తి, ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని రాజ్యాంగ పరిరక్షణ అభియాన్ మండల ఇంచార్జ సంగీతం శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల పరిధిలోని దేవునితండా, సనుగుల, రామారావుపల్లె, కిష్టంపేట గ్రామాల్లో జై భీమ్,జై బాపు, జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంంటి రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,గాంధీ చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించి రాజ్యాంగ పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, ఎగోలపు శ్రీనివాసు, నాగరాజు, బొల్లి పల్లి నాగయ్య, చిరంజీవి, నాగరాజు, సురేందర్ రావు, ముస్కు అజయ్ రెడ్డి, దేవరాజు, దూది శ్రీనివాసరెడ్డి, ఇందూరి మధు, సంతపురి బాలు తోపాటు పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త



## వైభవంగా రథోత్సవం

వేములవాడ, ప్రభాతవార్త.



శ్రీ రామనవమి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం వేములవాడ పట్టణంలో వైభవంగా రథోత్సవం జరిగింది. ఉత్సవ మూర్తులతోపాటు సీతారామచంద్ర స్వామి విగ్రహాలను పూలతో అలంకరించిన రథములపై ప్రతిష్టించి ఊరేగించారు. రాజన్న ఆలయం నుంచి వేణుగోపాల స్వామి ఆలయం వరకు మేళ తాళాలతో నృత్యాలు చేసుకుంటూ ఊరేగింపు కొనసాగింది. ఈ రథోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు, ఆలయ అధికారులు, ఉద్యోగులు, పట్టణ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

వేములవాడ మల్లారం రోడ్డు లోని నంది చౌరస్తా వద్ద బిజెపి నాయకుల సంబరాలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ బిజెపి ఆధ్వర్యంలో వేములవాడ మల్లారం రోడ్డు లోని నంది చౌరస్తా వద్ద భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రూరల్ బిజెపి అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ బిజెపి రెండు లోక్ సభ సీట్లతో మొదలుపెట్టి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో మూడు పర్యాయాలు కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి జనాల్లో విశేష ఆదరణ పొంది ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ అని చెప్పుకోవడానికి గర్వంగా ఉందనీ అన్నారు. దేశ ప్రగతి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని రాబోయే ఎన్నికలలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎర్రం మహేష్, అల్లాడి రమేష్, గోపు బాలరాజు, మాజీ ఎంపీపీ బండ మల్లేశం, రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోపు ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు నారాయణ, తిరుపతి మండల కార్యదర్శి శ్రీనివాస్ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సబ్ స్టేషన్ నిర్మాణానికి నిధుల మంజూరు పట్ల హర్షం

చందుర్తి ఏప్రిల్ 6 ప్రభాతవార్త:

చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయడం పట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి శేఖర్ మాట్లాడుతూ మూడు కోట్ల 52 లక్షల రూపాయలతో గ్రామంలో విద్యుత్ సమస్య, లో వోల్టేజీ పరిష్కారం కోసం సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు, సబ్ స్టేషన్ మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు, అలాగే గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి, కుల సంఘాల భవన నిర్మాణానికి, తాగునీటి నివారణ కోసం బోర్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం పట్ల ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నుల పండుగాగా సీతారామల కళ్యాణ మహోత్సవాలు

**గ్రామ గ్రామాల్లో కళ్యాణ వేడుకలు, అన్నదానాలు**

మంథని రూరల్ ప్రభాతవార్త:



శ్రీరామనవమిని పురస్కరించుకుని ఆదివారం రోజున లోకకళ్యాణార్థం శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు కనుల పండుగగా నిర్వహించారు. శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ వేడుకలకు తిలకిడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కళ్యాణ వేడుకలను చూసి పునీతు లయ్యారు. మంథని మండలంలో గ్రామాల్లో ఆలయలలో వేడుకలు నిర్వహించారు. సీత రాముల కళ్యాణం చైత్రశుద్ధ నవమి సందర్భంగా నిర్వహించే కళ్యాణ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం ముహూర్త సమయానికి ప్రారంభమయ్యే కళ్యాణ వేడుకలు వేద పండితులు శాస్త్రోత్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి విశేషంగా నిత్యపూజలు, అభిషేకం, అర్చనలు, హారతి, మంత్రపుష్పం తో ప్రారంభమై ఉదయం 930 నుండి కళ్యాణ వేదికపై శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలకు నిర్వహించారు. మంథని పట్టణంలోని గోదావరి నది తీరంలో గల శ్రీ కోదండ రామాలయంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో పట్టణంలోని దాగం లింగన్న నివాసంలో అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీరామ నగర్ లోని రామాలయంలో ఎగ్లాస్పూర్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో రచ్చపల్లి గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో మైదిపల్లి గ్రామంలో కళ్యాణ వేడుకలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు పానకం,వడపప్పు మహాప్రసాదంగా అందజేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమంలో స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

# అంగరంగ వైభవంగా ఎస్వీవీ అభినందన్ వేడుకలు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని సాయి ప్రగతి విద్యానికేతన్ లో శనివారం రాత్రి అభినందన్2025 వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ ఇంత మారు మూల గ్రామం లో కార్పొరేట్ తరహా విద్యను అన్ని హంగులతో అతి తక్కువ ఫీజులకు అందిస్తున్నందుకు ఈ పాఠశాల మేనేజ్ మెంట్ ను అభినందించారు. అదే విధంగా సాయి ప్రగతి విద్యానికేతన్ ఫౌండర్ అయిన ముత్తే చంద్రమోళి ని విద్యా విశిష్ట రత్న పేరు తో కార్యక్రమ అతిథులతో పాటు వారి పూర్వ విద్యార్థిని, విద్యార్థులు కలసి ఘనంగా సన్మానించడం జరిగింది. సన్మాన గ్రహీత మాట్లాడుతూ తన 36 ఏండ్ల ఉపాధ్యాయ వృత్తి లో ఎందరో విద్యార్థులను చక్కగా తీర్చిదిద్ది, ఇప్పుడు వారిని ఉన్నత స్థానాలలో చూస్తున్నందుకు చాలా సంతోషంగా ఉన్నదని, తన జీవన ప్రయాణం లో సంపాదించుకున్న ఆస్తులు వీరేనని తెలిపారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో పని చేస్తున్న నవీన అనే ఉపాధ్యాయిని వారి భర్త నరేష్ ను కోల్పో వడం జరిగింది. అట్టి నవీన ఉపాధ్యాయినికి మరియు వారి పిల్లలకు మనోధైర్యం కల్పిస్తూ పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు మరియు మేనేజ్ మెంట్ వారు అందరూ కలసి వారికి 40,000/ రూ.లు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి ,ట్రస్మా రాష్ట్ర సెక్రటరీ అరకాల రామ చంద్ర రెడ్డి , రామగిరి మండల విద్యాధికారి ఎ.కొంరయ్య, సాయి ప్రగతి విద్యానికేతన్ ఫౌండర్ ముత్తె చంద్రమోళి,ట్రస్మా పెద్దపల్లి జిల్లా నాయకులు అంజా రెడ్డి, ట్రస్మా రామగుండం నాయకులు సమ్మారావు, శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం గార్డెన్స్ అధినేత ఐలి మధు, కృష్ణవేణి వికాస్ కళాశాల అధినేత రవి కుమార్, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్ రంజిత్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు పోషకులు పాల్గొన్నారు. ఇంత మంచి కార్యక్రమం పాఠశాలలో నిర్వహించినందుకు పాఠశాల పూర్వ విద్యార్థులు మరియు పోషకులు హర్షం వ్యక్తం చేశారు.

# బడుగు, బలహీన వర్గాలకు మేలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం

**మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథని రూరల్ ప్రభాతవార్త:

బడుగు, బలహీన వర్గాలకు మేలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మంథని మండలం పుట్టపాక గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చాట్లపల్లి సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, గ్రామస్తులు క్షీ రాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్మాట్లాడుతూ పేదవారు కూడా సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతోనే రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇందులో భాగంగానే రేషన్ కార్డులో ఉన్న ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సన్న బియ్యం పంపిణీ వల్ల ప్రభుత్వంపై 3వేల నుంచి 4 వేల కోట్ల అదనపు ఆర్థిక భారం పడుతున్నా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికే తమ ప్రభుత్వం ముందడుగు వేసిందని అన్నారు. పేదవారికి సన్న బియ్యం పంపిణీ చేసేందుకే రైతులకు 500 బోనస్ ఇచ్చి సన్నవడ్లు పండిం చడానికి వారిని ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల



శ్రీధర్ బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఐలి శ్రీనివాస్, కల్వల రాజేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సవాయి గట్టయ్య, ఇల్లుటం వెంకటేశం, అవునురి రాజేశం, కన్నూరి రవి, రాజబాబు, చంద్ర మూర్తి, కొత్త ప్రవీణ్, సిరిశెట్టి అశోక్, సదానందం, ముప్పిడి సురేష్, మరిశెట్టి కుమార్, మహిళా అధ్యక్షురాలు హుస్సేన్ బి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కామ్రేడ్ బిటి రణదీవే స్ఫూర్తితో కార్మిక రాజ్య స్థాపనకై కృషి

మంథని రూరల్ ప్రభాతవార్త:



కామ్రేడ్ బిటి రణదివే స్ఫూర్తితో కార్మిక రాజ్య స్థాపనకు కృషి అని కామ్రేడ్ బీటి రణదివే వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం మంథనిలో మంథని విద్యార్థి యువత కార్యాలయంలో సిఐటి యు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమార్ స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ భారత కార్మిక ఉద్యమ నిర్మాత కామ్రేడ్ బిటి రణదీవే స్వాతంత్ర పోరాటంలో పాల్గొంటూ కార్మిక కష్టజీవుల హక్కుల కోసం రాజిలెని పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఈ దేశంలో కార్మిక సంఘాలకు కేంద్రబిందువుగా ఉన్న విప్లవకర ట్రేడ్ యూనియన్ సీఐటీయూ ని స్థాపించడంలో కామ్రేడ్ రణదీవే ప్రముఖ పాత్ర వహించారని అన్నారు ఆర్థిక పోరాటాలతో పాటు సామాజిక సాధన కోసం కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహించాలని అన్నారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ఈ దేశంలో కార్మిక రాజ్య స్థాపన కోసం పోరాటాలను కొనసాగిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, సిపెల్లి రవీందర్, సహాయ కార్యదర్శి జి జ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ ,నాయకులు ఆర్ల సందీప్, జి.సురేష్, పాల్గొన్నారు.




# మత సామరస్యానికి ప్రతీక లొంకకేసారం గ్రామం

**హిందూ సంప్రదాయ పండుగలలో ముస్లింల సహకారం..**

**గత ఆరు ఏళ్లుగా వైభవంగా రాములోరి కళ్యాణం..**

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం లొంకకేసారం గ్రామ నడిబొడ్డున నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కళ్యాణం వైభవంగా నిర్వహించారు. 10 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆలయంలో ఆరు సంవత్సరాల నుండి గ్రామస్తులు అందరూ కలిసి ప్రతి దైవ కార్యక్రమం సంతోషంగా,వైభవంగా జరుపుకుంటారు. మత సామరస్యానికి ప్రతీకగా లొంకకేసారం గ్రామాన్ని చెప్పవచ్చు. తెలంగాణ ఏర్పడిన తదుపరి ఏర్పడిన చిన్న నూతన గ్రామ పంచాయతీ మొదటి సర్పంచిగా ఎన్నికైన ముస్లిం మతానికి చెందిన ఎండి మంజూరుతో పాటు, ఇతర ముస్లిం గ్రామస్థులు ప్రతి హిందూ పండగ, పూజలు, ఉత్సవాలలో లొంకకేసారం గ్రామ ప్రజలలో మమేకమై అన్ని రకాలుగా సహకరిస్తుంటారు. యధావిధిగా ఈ సంవత్సరం కూడా జరిగే ఉత్సవాలలో పాల్గొన్న భక్తులు గ్రామ ప్రజలందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహించారు. గ్రామంలోని ప్రజలందరూ పాల్గొని కార్యక్రమం ఖర్చులకు తమ వంతు శక్తికొలది ధన, వస్తు రూపేనా చందాలు పోగేసుకుని సంతోషంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఈయేడు కూడా ఆలయ పూజారి కోవెల శ్రీనివాసాచార్యులు, అర్చకులు కంజర్ల వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోత్తంగా, వేద మంత్ర ఉచ్చరణలతో వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించగా ఒజ్జ స్వర్ణలతసురేష్ దంపతులు రాముని తల్లి తండ్రులుగా, వీరవేని సౌందర్య శ్రీనివాస్ దంపతులు సీతాదేవి తల్లితండ్రులుగా వ్యవహరిస్తూ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ వేదిక ముందు కూర్చుండి ఆలయ కమిటీ సేవకులు అందించిన రామరసం సేవిస్తూ కళ్యాణం అయ్యేంతవరకు భక్తిశ్రద్ధలతో తిలకించి, కళ్యాణం అనంతరం స్వామివార్లను దర్శనం చేసుకుని కట్న కానుకలు సమర్పించుకొని, అక్షి ంతలు తీసుకొని, ప్రసాద భోజనాలు స్వీకరించారు.

# సన్న బియ్యం పంపిణీతో పేదల ఇంట్లో పండగ

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలోని ఎక్లాస్ పూర్ గ్రామంలో ఆదివారం గ్రామశాఖ అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంథని డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యం పంపిణీ పథకం ప్రవేశపెట్టి సన్న బియ్యం పంపిణీతో పేదల ఇళ్లల్లో పండుగ వాతావరణం ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పౌరసరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమర్ రెడ్డి, ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెరవేనా లింగయ్య, మాజీ ఎంపిటిసి పెండ్లి చైతన్య ప్రభాకర్ రెడ్డి,ఎస్సి సెల్ మండల్ ఉపాధ్యక్షులు ఆర్లనారాయణ, కిసాన్ సెల్ మండల్ అధ్యక్షులు అర్థం సది, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు జంజర్ల శైలేందర్,యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాదారపు నితీష్, మంథని శ్రీనివాస్, నల్ల శేఖర్, కిసాన్ సెల్ గ్రామశాఖ అధ్యక్షులు, నాంపల్లి సతీష్, సోషల్ మీడియా కో కో ఆర్డినేటర్ పంచిక దేవేందర్ యూత్ కాంగ్రెస్ నాయకులు బూడిద రమేష్,బండి మహేష్ నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా రాములోరి కళ్యాణం

**-భక్తులతో సందడిగా మారిన ఆలయాలు**

**- భక్తులకు రామరసం పంపిణి**

గొల్లపల్లి ప్రభాతవార్త :



జగదానంద కారకుడి జగత్ కళ్యాణం ఆదివారం కన్నుల పండుగగా జరిగింది. వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలు సన్నాయి మేళంతో సీత రామచంద్రుల వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయం, మండల వ్యాప్తంగా రాములవారి ఆలయాలతో పాటు వివిధ ఆలయాలలో వైభవంగా రాములవారి కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ ఘట్టం లో ముఖ్యమైన మధుపర్కం, జీలకర్ర, బెల్లం, కన్యా దానం, మంగళసూత్రధారణ, తలంబ్రాలు తంతును శాస్రోక్తంగా నిర్వహించారు. వేద పండి తులు శ్రీ సత్యనారాచార్యులు పురోహితుల ఆధ్వర్యంలో కళ్యాణం మహోత్సవం జరపగా, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వీక్షి ంచారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు గొల్లపల్లి లో కీశే. ముస్కు కిష్టారెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి ల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు. భక్తులకు అత్యవసర పరిస్థితుల లో ఆరోగ్య సిబ్బంది స్టాల్ ఏర్పాటు చేసుకుని సేవలు అందించారు, పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కళ్యాణం లో ఆలయ ధర్మకర్త అనంతుల భూమయ్య దంపతులు, ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి దంపతులు, గొల్లపల్లి ఎస్ ఐ సతీష్, వెల్గటూర్ ఎస్ ఐ ఉమాసాగర్ దంపతులు, గ్రామస్తులు కళ్యాణం లో పాల్గొన్నారు. అనంతరం వారికి స్వామి ప్రసాదం అందజేసారు. గ్రామం లోని భక్తులు గుట్ట పై ఉన్న ఆలయం వద్దకు వెళ్ళటానికి దాతల చే వాహన సౌకర్యం కల్పించారు సుమారు నాలుగు వేల మంది స్వామి వారి కళ్యాణం వీక్షించి అన్నప్రసాదం స్వీకరిం చారు గత వారం రోజులుగా కుల సంఘాల సభ్యులు, యువకులు, మహిళలు సేవలం దిస్తున్నారు. భీమ్ రాజు పల్లి లో స్వామివారి కళ్యాణం అనంతరం బి బి కే ట్రస్ట్ ఆధ్వర్యంలో హిందూ సనాతన ధర్మ ప్రచారకురాలు డాక్టర్ శిల్పదీది గార్ల చే శ్రీ రామాయణ ప్రవచనాలు వినిపించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్తులు పాల్గొని సేవలందించారు.

# కమనీయం..రమణీయం.. రాములోరి కళ్యాణం

**-జై శ్రీరామ్ నామస్మరణతో మారు మ్రోగిన ఆలయాలు**

ఎండపల్లి,, ప్రభాతవార్త:

మండలంలో సీతారాముల కళ్యాణ మహో త్సవం వైభవంగా, ప్రముఖ వేద పండితుల వేదమంత్రోచ్చరణలు, భక్తులకోలా హలం, ఆధ్యాత్మిక శోభ నడుమ మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఆలయ కమిటీ సభ్యులు భక్తజనం మధ్యలో జై శ్రీరామ్ నామ స్మరణతో ఆలయాలు మారు మ్రోగాయి, శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ఆదివారం వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. భక్తులు తనివి తీర చూసి తరించారు. అనంతరం భక్తులకు నిర్వాహకులు, ఆలయ కమిటీ సభ్యులు ఆన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు, కాగా సీతారాముల కళ్యాణ మహోత్సవం చూడడానికి వచ్చిన పరిసర ప్రాంత భక్తులు తో ఆలయ పరిసర ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి. సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వీక్షి ంచిన వేలాది మంది భక్తులు భక్తిపార వశ్యంలో మునిగి తేలారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు, అనంతరం సంగీత వాయిద్యాల నడుమ నిర్వహించిన శోభా యాత్ర పలువురిని ఆకట్టు కుంది, ఈ కళ్యాణ మహోత్సవాన్ని మండల



వ్యాప్తంగా పలు ఆలయ కమిటీ ఛైర్మన్ సభ్యులు, యువత, ప్రజలు పాలు పంచుకొని కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు సీతారాముల కళ్యాణ మహోత్సవం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుండాటీ గోపిక జితేందర్ రెడ్డి, ప్రముఖులు, నాయకులుయువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

## అనాధలైన పిల్లలకు అండగా విహెచ్ఆర్ ఫౌండేషన్

**ఛైర్మన్ వ్యాళ్లహరీష్ రెడ్డి 15,000,రూపాయలు, నిత్యావసర సరుకులు అందజేత**

ఎండపల్లి, ప్రభాతవార్త:




మండలంలోని మారేడుపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన బిట్కొ తిరుపతి కొద్దికాలం క్రితం అనారోగ్యంతో మృతి చెందారు, దీంతో రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం కావడంతో వారి పిల్లలు వర్శిని, అశ్విత్ లు అనాధలుగా మారారు. విషయం తెలుసుకున్న తెలిసి పాలకుర్తి మాజీ ఎం.పి.పి వ్యాళ్ల అనసూర్య రాంరెడ్డి కుమారుడు విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు (ఎన్ఆర్ఐ) హరీష్ రెడ్డి పిల్లల పరిస్థితి తెలుసుకుని వారికి ఆర్థిక సహాయంగా 15000 రూపాయలు, నిత్యావసర సరుకులని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పిల్లలకు అన్నివేళలా సహాయ సహకారాలు అందించుటకు విహెచ్ఆర్ ఫౌండేషన్ సిద్దంగా ఉందని, పిల్లల బాగోగుల విషయంలో భవిష్యత్తులో ఎలాంటి లోటు రాకుండా అన్ని విధాలుగా అండగా ఉంటామని వి హెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఛైర్మన్ వ్యాళ్ళ హరీష్ రెడ్డి చరవాణి ద్వారా మాట్లాడి హామీ ఇచ్చారు, కాగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన విహెచ్ఆర్ ఫౌండేషన్ కు కుటుంబ సభ్యులు, బంధువులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,

## కళ్యాణం .. రమణీయం

**- వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం**

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి క్షేత్రం తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సీతా రాముల కళ్యాణోత్సవ వేడుకల్ని ఆదివారం వైభ వంగా నిర్వహించారు. ధర్మపురి శ్రీ



లక్ష్మీ ృనరసిం హస్వామి దేవస్థానం ఆవరణలో గల శేషప్ప కళావేదికపై స్వామివారి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించగా వేలాదిమంది భక్తులు స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అలాగే గోదావరి తీరానగల రామాంజనేయ స్వామి ఆలయంతో పాటు మండలంలోని తిమ్మాపూర్, దమ్మన్నపేట్ , రాజారం, జైన, దొంతాపూర్ గ్రామాల్లో రాములవారి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ విప్ ,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ ఇట్టి కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొని, అన్నదాన కార్యక్రమానికి రూ. 5016 విరాళం అందించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి నర్సింగరావ్ తిమ్మాపూర్ గ్రామంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన కళ్యాణోత్సవ వేడుకల్లో పాల్గొని పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్య క్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ ఛైర్మన్ జక్కు రవీందర్, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకుడు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త

## వైభముగా రాములోరి కళ్యాణం

వెల్గటూర్ ఏప్రిల్ 06 ప్రభాత వార్త:

వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీరామ భక్తాంజనేయ స్వామి వారి



ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం రాములోరి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు అర్చకులు వకలాభరణం నరసింహ స్వామి వెంకటేష్, స్వామి నారాయణ స్వాముల ఆధ్వర్యంలో కళ్యాణాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు, కళ్యాణం లో గంద్ర వసంతరావు విజయలక్ష్మి ృ బందెల ఉదయ గౌడ్ మోనిక దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు, కళ్యాణ అనంతరం గంద్ర విష్ణువర్ధన్ రావు జీవిత కుమార్తెలు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ఇట్టి అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున కొనసాగింది, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ మెరుగు నరేష్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

ఎండపల్లి, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం గుల్ల కోట బస్టాండ్ వద్ద బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధర్మపురి నియోజక వర్గం ఇన్చార్జి కొమ్ము రాంబాబు మండల నాయకులు ఆద్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నం కిరణ్ బిజెపి జెండా ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి కుటుంబానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారుపార్టీ ద్వారా భరతమాతకు సేవ చేయడంలో తమ జీవితాలను త్యాగం చేసిన పార్టీ వ్యవస్థాపక సభ్యులకు, కోట్లాదిమంది నిస్వార్థ కార్యకర్తలకు నివాళులు అర్పిస్తున్నామన్నారు, అలాగే సన్న బియ్యం పంపిణీ చేస్తున్న రేషన్ షాప్ ల వద్ద, మోడీ ప్రభుత్వ గ్యారంటీ అందరికీ ఆహారం పౌష్టిక సమాజం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం లో భాగంగా, వన్ నేషన్ వన్ రేషన్ కార్డు పథకం కింద ప్రతి నెల ఉచిత బియ్యం గోడ పత్రిక ప్రదర్శించారు, భారత దేశంలో వన్ నేషన్ వన్ రేషన్ ప్రవేశ పెట్టిందే బీజేపీ ప్రభుత్వం, అన్ని రాష్ట్రాలకు ఇచ్చినట్టుగా తెలంగాణలో కూడా తెల్లరేషన్ కార్డు కల్గిన ప్రతి ఒక్కరికీ ఐదు కిలోల బియ్యం మూడు సంవత్సరాల నుంచి ఉచితంగా అందిస్తోంది నరేంద్ర మోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొమ్ము రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధర్మపురి నియోజకవర్గం ఇంచార్జ్ కొమ్ము రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి పొన్నం నరేష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు అమరగొండ దివాకర్, మండల ఉపాధ్యక్షులు గోపన వేణి గంగాచలం , గ్రామ యూత్ అధ్యక్షులు మూల ప్రశాంత్, బూత్ అధ్యక్షులు మెరుగు తిరుపతి, గుజ్జేటి వేణు, బాయిగారి సాయికిరణ్, అమరగొండ అఖిల్, తదితరులు పాల్గొన్నారు

# కమనీయం... లోకాభిరాముని కళ్యాణం

**- వేములవాడ రాజన్న సన్నిధిలో వైభవంగా రాములోరి కల్యాణం**
**- స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ కుమార్**

వేములవాడ, ప్రభాతవార్త.



సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీ సీతారామచంద్ర స్వామి రామాలయం నందు వేద మంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ గెస్ట్‌హౌస్ ముందు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూల మండపంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. శ్రీ రామ నవమి సందర్భంగా ఆలయంలో శ్రీ స్వామివారికి ఉదయం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ సీతారామ చంద్ర స్వామివారికి పంచ ఉపనిషత్తుల ద్వారా రుద్రాభిషేకం గావించారు. ఉదయం 9:35 నిమిషాలకు ప్రారంభమైన కల్యాణ వేడుకలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగాయి. ఉదయం 11గంటల 55 నిమిషాలకు అభిజిత్ లగ్నం సుముహూర్తమున శ్రీ స్వామివారి కల్యాణం కన్నుల పండుగగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ తరుపున కమిషనర్ అన్వేష్ కుమార్, బీజెపి తరుపున కేంద్ర మంత్రి బండి సంజయ్ పంపించిన పట్టు వస్త్రాలను బీజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ ఆధ్వర్యంలో సమర్పించారు. కల్యాణం అనంతరం అర్చకులు పూర్ణాహుతి చేశారు. సాయంత్రం అంతరాలయంలో డోలోత్సవం, వసంతోత్సవం నిర్వహించారు. ఉగాది పర్వదినం నుంచి ప్రారంభమైన శ్రీ రామనవమి ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. హరి హరక్షేత్రంగా భాస్కర క్షేత్రంగా పిలువబడుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివుడికి, రామునికి సమానంగా పూజలు నిర్వహించడం అనాధిగా, ఆనవాయితీగా వస్తోంది. ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు లక్షలాది భక్తుల మధ్య వైభవంగా నిర్వహించారు. వేములవాడ రాజన్న సన్నిధిలో మహాశివరాత్రి జాతర తర్వాత అతి పెద్ద జాతరగా శ్రీ రామ నవమి ఉత్సవాలు జరుగుతాయి. కన్యాదాతలుగా భాను క్రాంతి దంపతులు వ్యవహరించారు. స్వామివారి కల్యాణ తంతు జరిగి అక్షింతలు పడగానే వెంటనే జోగినులు శివపార్వతులు ఒకరినొకరు తలపై తలంబ్రాలు పోసుకొని శివున్ని పెళ్లి చేసుకున్నట్లుగా భావిస్తారు. జోగినులు పార్వతులు భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. స్వామివారి కల్యాణానికి పట్టణ ప్రజలతోపాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. భక్తులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని సదుపాయాలు కల్పించడంతో కల్యాణం సాఫీగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అన్వేష్ కుమార్, కాంగ్రెస్, బీజెపి, బిఆర్ఎస్ నాయకులు, ఆలయ ఈవో వినోద్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతా రాముల కళ్యాణం

**రాములోరి కళ్యాణానికి భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





శ్రీరామ నవమి సందర్భంగా సీతా రాముల కళ్యాణానికి జగిత్యాల జిల్లా కేంద్రంలో ని ప్రముఖ ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. సీతారాములా కళ్యాణం చూతం రారండీ అంటూ ఆలయాలకు పెద్ద ఎత్తున భక్తులు చేరుకుని చూడ చక్కని వధూ వరులను తిలకించి భక్తులు పునీతులయ్యారు.వేసవి కాలం దృష్ట్యా నిర్వాహకులు ఆలయాల్లో చలువ పందిళ్ళు చేసి, త్రాగునీటీ వసతి, అన్నదానం చేశారుజగిత్యాల జిల్లాలో నీజగిత్యాలలోని ధరూర్ క్యాంపులోని కోదండరామ స్వామి ఆలయం, చిన్నగట్టు ఆంజనేయ స్వామి ఆలయం, మార్కండేయ స్వామి, అభయ ఆంజనేయ స్వామి ఆలయాల్లో స్వామి వారల ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించి బాజా భజన్త్రీలతో మండపాలకు ఎదుర్కోలు ద్వారా తీసుకెళ్లి వేదమాంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా, భక్తుల కొలాహలం మధ్య సీతా రాముల కళ్యాణన్ని వేద బ్రాహ్మణులూ,వేద పండితులు వైభవోపేతంగా, కన్నులపండువగా జరిపారు.సీతా రాముల ఆది దంపతుల పెళ్ళికి ఇరు పక్షాల పెళ్లి పెద్దలుగా పలువురు దంపతులు కూర్చోగా వేద పండితులు కళ్యాణన్ని అ్నగరంగ వైభవంగా జరిపించారు.కోదండరాముని కళ్యాణానికి హాజరైన భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన పిదవ అన్నదానం చేశారు.హనుమాన్ దీక్షా స్వాములు శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ఉదయాన్నే ప్రత్యేక పూజలు చేసి స్వాముల వారి కళ్యాణంలో భాగస్వాములయ్యారు.జగిత్యాల సమీపంలోని చిన్నగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రముఖ వాస్తు శాస్త్ర పండితులు శ్రీమాన్ నంబీ వేణుగోపాల చార్య కౌశికమాట్లాడుతూ శ్రీరాముడు త్రేతా యుగంలో 17 లక్షల 50 వేల సంవత్సరాల క్రితం జన్మించినప్పటికి ఆయనను నేటికి పూజిస్తున్నామని పేర్కొన్నారు. శ్రీరాముడు 11వెల ఏళ్ళు రాజ్యపరిపాలన చేశాడని గురించి భక్తులకు చక్కగా వివరించారు. ప్రకృతి, ప్రజా, బంధు అనే ఐదు సూత్రాలననుసరించి శ్రీరాముడు పరిపాలన చేశాడని, ధర్మ సంస్థాపన కోసం రాముడు జన్మించాడని కొనియాడారు.కార్యక్రమంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, అడ్వొకేట్ జ్యోతి లక్ష్మణ్ ,జితేందర్, జీ ఆర్, చిట్ల అంజన్న, డాక్టర్. గురువారెడ్డి, పొంపట్టి రవిందర్, ఎన్గం కిషన్ రెడ్డి, చిట్ల శంకర్, అశోక్ రావు, వెంకట్ రావు,గట్టు గంగయ్య, సురేందర్, మల్లారెడ్డి,గాదే మహేష్, బియ్యాల కొమురయ్య, బియ్యల శేఖర్, మ్యాకల వెంకటేష్, కొండ్ర లక్ష్మణ్,కొండ్ర భీమేష్,మ్యాడం సాంబయ్య, గడ్డం నారాయణ, కిషన్,పెద్ద సంఖ్యలో భక్తులు, దీక్షా స్వాములు పాల్గొన్నారు.

# 49వ డివిజన్‌లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 49వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ సనా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల ఆహార భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని ప్రజల దాకా చేరవేసేందుకు మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేస్తుండడం అభినందనీయమని అన్నారు. నూతనంగా ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం ప్రజలంతా మంచి భోజనం చేయాలనే సంకల్పంతో సన్న బియ్యం సరఫరా ప్రారంభించడం జరిగిందని, ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమనీయం...సీతారాముల కల్యాణం!!

**పల్లకి సేవలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

రాయికల్ ప్రభాతవార్త:




ముత్యాల పందిళ్ళు...మంగళ వాయిద్యాలు..వధూవరుల ఎదుర్కోల్లు...ముత్యాల తలంబ్రాలు.. పట్టు వస్త్రాలు,పుస్తేలు,మట్టేలు సమర్పించి... వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య రఘువంశ రామయ్య...సుగుణాల సీతమ్మ కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది.ఆదివారం రాయికల్ పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయం,మండలంలోని అయోధ్య,తాట్లవాయి, బోర్నపెల్లి,ఇటిక్యాల్, భూపతిపూర్,రామాజీపేట, గ్రామ రామాలయంలో వేద పండితుల మంత్రోత్సవాలు,మంగళ వాయిద్యాల మధ్య సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం సీతా రాముల ఉత్సవ మూర్తులను గ్రామాల పురవీధుల్లో ఊరేగించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.డిప్యూటీ తహశీల్దార్ గణేష్ దంపతులు ప్రభుత్వం తరపున శ్రీ కోదండ సీత రామచంద్ర స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు,పట్టు వస్త్రాలు,పూస్తేలు,మట్టేలు సమర్పించారు. రాయికల్ పట్టణంలోని హనుమాన్ ఆలయంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఉత్సవమూర్తుల పల్లకిని భుజాలపై మోసి ఊరేగింపుగా తరలివచ్చారు.మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత కల్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఆలయాల్లో జరిగిన సీతారామ కల్యాణ మహోత్సవాన్ని గ్రామ ప్రజలు భక్తులు వీక్షి ంచారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి,మాజీ కౌన్సిలర్ మ్యాకల అనురాధ, మండల యూత్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, యూత్ పట్టణ అధ్యక్షులు బత్తిని నాగరాజు,మాజీ సర్పంచ్ ఎద్దండి భూమ రెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్,పొన్నం శ్రీకాంత్,భూమా గౌడ్,కోల రవి,వాసం దిలీప్,ఆనందం,గోపాల్, కడకుంట్ల నరేష్,రాకేష్ నాయక్,రాజేష్,అశోక్,రాజీవ్,జక్కుల రవి,రవి,కట్ల నర్సయ్య,నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే

**- ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి :ఎమ్మెల్యే విజ్జన్న**

ఓదెల ప్రభాతవార్త:



శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఓదెల మండలం లోని గుంపుల గ్రామంలోని రామభద్ర ఆలయంలో శ్రీ సీత రాముల వారి కళ్యాణ వేడుకలలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు మరియు ఆలయ అర్చకులు అనంతరం ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ శ్రీరామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవాలను ప్రజలు ఘనంగా నిర్వహిం చుకోవడం ఎంతో గొప్పతనం అని ప్రజల అందరూ అభివృద్ధి చెందాలని పాడి పంటలు సమృద్ధిగా పండి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ప్రజలంతా ఉండాలని కోరుకు న్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతిరెడ్డి విజేందర్ రెడ్డి పదాల రాజు తిప్పారావు సంపత్ రెడ్డి రజనీకాంత్ గుంటి సదయ్య స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ పేదవాడికి సన్న బియ్యం అందజేత

**ప్రతీ రేషన్ షాపు ముందు ప్రధాని మోడీ ఫొటో ఏర్పాటు చేయాలి**
**బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రతీ పేదవాడికి 5 కిలోల సన్న బియ్యం ఉచితంగా అందజేస్తుందని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. గోదావరిఖనిలోని పలు రేషన్ షాపులను ఆదివారం ఆమె సందర్శించి, ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని రేషన్ షాపు ఏర్పాటు చేయాలని డీలర్లని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న 5కిలోల ఉచిత బియ్యానికి కేవలం ఒక కిలో బియ్యాన్ని అందజేస్తూ మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే అందజేస్తుందని అబద్ధపు ప్రచారం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచార తీరును చూస్తుంటే సొమ్మొకరిది సోకొకరిది అన్నట్టు ఉందని ఎద్దేవా చేశారు. లబ్ధిదారులకు ప్రధాని మోడీ అందజేస్తున్న ప్రభుత్వ పథకాల గురించి వివరించి, రేషన్ షాపు ముందు మోడీ చిత్రపటాన్ని పెట్టే వరకు రేషన్ షాపు నుండి వెనుదిరిగి వెళ్ళేది లేదని డీలర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోమల మహేష్, కొండపర్తి సంజీవ్, మచ్చ విశ్వాస్, ఆకాశ్, రంజిత్, కుర్ర రాజేందర్ తదితరులున్నారు.

## మజ్జిగ, పులిహోర పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ మరియు పులిహోర పంపిణీ శ్రీ రామ నవమి సందర్భంగా గోదావరిఖని రాంమందిర్‌కు వచ్చే భక్తులకు వేసవిని దృష్టిలో పెట్టుకొని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గోదావరిఖని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మజ్జిగ, పులిహోర పంపిణీ చేపట్టారు. ముఖ్య అతిథిగా ట్రాఫిక్ సిఐ నాగేశ్వర రావు హాజరై, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి భాస్కర్, ప్రధాన కార్యదర్శి శనిగరపు మల్లేష్, కోశాధికారి బండారి ప్రసాద్, దుస్స మహేష్, రెడ్డి శ్యాంప్రసాద్, కోడి రామకృష్ణ, ఆరెల్లి శ్రీధర్ గౌడ్, గణేష్, గౌడ రమేష్, ఎంబరి గంగాధర్, గట్టు భీష్మ కుమార్, కోడిపల్లి వాసు రావు, దాగం రాకేష్ తదితరులున్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకురాలు సొమారపు లావణ్య అరుణ్ కుమార్, సీనియర్ నాయకులు మహావాది రామన్న బిజెపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశాన్ని శక్తివంతమైన, సౌభాగ్యకరమైన దేశంగా తీర్చిదిద్ది, భారతదేశపు ఘనమైన ప్రాచీన సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడం లక్ష్యంగా బిజెపి పార్టీ పని చేస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే ఒక పటిష్టమైన దేశంగా తీర్చిదిద్దడమే కాకుండా ఈ రోజు భారతదేశ ఆర్థిక వ్యవస్థ గత ప్రభుత్వాలు సాధించలేని విధంగా మెరుగుపడడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాసిపేట శివాజీ, సుల్వ లక్ష్మీనారాయణ, పెద్దపల్లి రవీందర్, చంద్రశేఖర్, కోమల పురుషోత్తం, నవీన్ గౌడ్, చుక్కల రాములు, మంజూల, సతీష్, కుమారస్వామి, బండారి సతీష్, మేడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త:



శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజున జూలపల్లి మండలంలోని తేలుకుంట, కొనరావుపేట గ్రామాల్లో, మండల కేంద్రంలోని రామాలయాల్లో శ్రీ సీత రామస్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు తిలకించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు కి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బోద్దుల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ సొల్లు శ్యామ్, దారబోయిన నర్సింగ్ యాదవ్, దండే వెంకటేశ్వర్లు, బోట్ల వెంకటేష్, గొట్టం హనుమంత రెడ్డి, కోడూరి కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విజేతగా నిలిచిన రిలే సి I జట్టు

గోదావరిఖని, ప్రభాతవార్త:

క్రికెట్ పోటీ విజేతగా రిలే సి 1 ఇంక్లయిన్ ఉద్యోగుల జట్టు నిలిచింది. ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 1వ ఇంక్లయిన్ ఉద్యోగులను 7 జట్లుగా విభజించి 14 లీగ్ మ్యాచ్‌లను నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం ఫైనల్ మ్యాచ్ గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో చేపట్టారు. టోర్నమెంట్ నిర్వాహకులు సిర్ర మల్లికార్జున్, వినయ్ కుమార్, రమేశ్ కుమార్ వ్యవహరించారు. ఫైనల్ మ్యాచ్‌లో జిడికె 1వ ఇంక్లయిన్‌కు చెందిన రిలే ఎ, రిలే సి ఉద్యోగుల జట్లు పాల్గొన్నాయి. ఈ ఫైనల్ మ్యాచ్‌లో రిలే సి జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా మొదటి బహుమతి 15వేలు, రెండవ బహుమతి 10వేల రూపాయలను అందజేశారు. విజయం సాధించిన జట్టుకు గుర్తింపు సంఘం ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ ట్రోఫీని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, ఎఐటియుసి వైస్ ప్రెసిడెంట్స్ సంకె అశోక్, మాదన మహేష్, ఫిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, నాయకులు గుర్రం ప్రభుదాస్, స్పాన్సర్స్ మేకల నాంపల్లి, జక్కుల శంకర్, సుంకరి నారాయణ, కే.రమేష్, డి.సురేష్, డి.రామచందర్, బి.సాయి, టోర్నమెంట్ నిర్వాహకులు మల్లికార్జున్ భరత్, సతీష్, సంతోష్, చంద్ర శేఖర్, రమేశ్, చంద్ పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని వివిధ గ్రామాలలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఓదెలలో బిజెపి పార్టీ నాయకులు బిజెపి జెండా ఆవిష్కరించి స్వీట్లు పంచినారు ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యకర్తలు మెరుగు సారంగం మండల ప్రధాన కార్యదర్శి తీర్థాల కుమార్ చింతం సత్యనారాయణ ఏం బాడీ కుమార్ వంగరి చందు మేకల రవి దాత రాకేష్ రామినేని సతీష్ క్యాతం సాయి శాతల్ల కుమార్ కొనిశెట్టి రమేష్ రామినేని రాజేంద్రప్రసాద్ క్యాతం మల్లేశం రామినేని శివ జంగం సంతోష్ రామగిరి కృష్ణ సాగర్ మేకల అశోక్ కుమార్ మిర్యాల రాజు తదితరులు పాల్గొన్నారు కొలనూరు గ్రామంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి మదనయ్య పాటు జెండాను ఎగురవేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఖైరు నిస్సా తాజ్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంగరి అనిల్ మండల ప్రధాన కార్యదర్శి పుల్ల సదయ్య రజనీకర్ రెడ్డి చినాల సుమన్ గోపు మల్లారెడ్డి డాక్టర్ వెంకటేష్ పర్ష శ్రీను పర్ష కృష్ణ తోటపల్లి కుమార్ కర్రె ప్రభాకర్ రెడ్డి కారంగుల నవీన్ అంతగిరి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు పోత్కపల్లి గ్రామంలో బిజెపి నాయకులు శనిగరపు రమేష్ పార్టీ జెండాను ఎగురవేశారు ఈ కార్యక్రమంలో రవీందర్ అక్షయ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## అమ్మపరివార్‌లో జన్మదిన వేడుకలు

**చిన్నారులకు బట్టల పంపిణీ**

గోదావరిఖని, ప్రభాతవార్త:



మాజీ ఎంపీపీ, శ్రీ ఆది వరహాస్వామి ఆలయ మాజీ చైర్మన్ ఇనగంటి ప్రేమలత జగన్నాథ రావుల కుమారుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇనగంటి రామారావు పుట్టినరోజు సందర్భంగా గోదావరిఖనిలోని అమ్మ పరివార్ అనాథ ఆశ్రమంలో వ్యాపారవేత్త పీట్ల గోపాల్, హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇనగంటి రామారావుచే కేక్ కట్ చేయించి వేడుకలను నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించి, చిన్నారులకు బట్టలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథలకు చేయూతనివ్వడం మహా పుణ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇనగంటి రోహిత్ రావు, కమ్మ గోని అనిల్, విజయ్, సయ్యద్ జాకీర్, చెన్నూరు అభిలాష్, దొంకెన విజయ్, కీర్తి సాయి, దయ్యాల రమేష్, తాటికొండ లింగాచారి, నల్లెల్లి ఈశ్వర్, విష్ణు, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం సిఐటియు అవగాహన అంశంపై సదస్సు

గోదావరిఖని, ప్రభాతవార్త:



భారత కార్మిక ఉద్యమ నిర్మాత, సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బిటి రణదీవే 35వ వర్ధంతి సందర్భంగా గోదావరిఖని సిఐటియు శ్రామిక భవన్‌లో బీటీ రణదీవే చిత్రపటానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సామాజిక న్యాయంసిఐటియు అవగాహన అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూమహనీయుల స్ఫూర్తితో సామాజిక అణిచివేతపై పోరాడాలని పిలుపునిచ్చారు. నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాల మూలంగా, దేశంలో ఉన్న కుల వ్యవస్థ మూలంగా కార్మికులు చీలికలు, పేలుకలుగా మారే ప్రమాదం ఉందని, శ్రామిక వర్గం చీలిపోకుండా మరింత ఐక్యపరచాలంటే సామాజిక న్యాయ సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కుల నిర్మూలన జరిగితేనే కార్మిక రాజ్యాస్థాపన సాధ్యమవుతుందని, అందుకే ఈ వారం రోజులపాటు జరిగే క్యాంపెయిన్‌లో జిల్లాలోని కార్మికులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు మెండె శ్రీనివాస్, ఆర్జీ 1 అధ్యక్షులు ఆరెపల్లి రాజమౌళి, తోట నరహరి రావు, ఆసరి మహేష్, దాసరి సురేష్, బూరుగుల రాములు, ఈదుల సాగర్, ఈద వెంకటేశ్వర్లు, పి శ్రీనివాసరావు, వంగల శివరాం రెడ్డి, జి దుర్గాప్రసాద్, పెద్దపల్లి శశికిరణ్, మల్క కార్తీక్, ఫక్రుద్దీన్, సాగర్, సిహెచ్ ఉపేందర్, బంద్ర మహేశ్వరి, టి.సుజాత, బి.రజిత, వాణీ, వాసవి, నర్సమ్మ, శంకరమ్మ, రాజయ్య, శివ, తిరుపతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామ నవమి సందర్భంగా సీతారాములోరి కళ్యాణం

బుగ్గారం ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో పలు గ్రామాల్లో సీత రాముల కళ్యాణం రంగ రంగ వైభవంగా జరిగింది బుగ్గారం మండల కేంద్రంలోనీ గోపులాపూర్ గ్రామంలోని శ్రీ రామ చంద్ర స్వామి వారిని కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన ..ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ తుల ఉమా బుగ్గారం మండల తాజా మాజీ ఎంపీపీ జెడ్పిటిసి సభ్యులు బాదినేని రాజమణి రాజేందర్ ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాతో సన్మానించారు

## ధర్మారం మండలం సీతారాముల కళ్యాణం

ధర్మారం ప్రభాత వార్త:



ధర్మారం మండల కేంద్రంలోనీ రామాలయాన్నీ సందర్శించి రామ చంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం మండలంలో కనుల పండగగా సీతారాముల కళ్యాణం

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలంలో రామాలయంలో 14వ సంవత్సరం శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా రామాలయ ప్రధాన అర్చకుడు, అభిరామ్ పండితుల వేద మంత్రోచ్చారణాలు, మారుమోగాయి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమము మాజీ జెడ్పిటిసి ఉస్కూరి పద్మజా జితేందర్ రావు, మరియు భక్తుల సహకారులతో నిర్వహించారు, మరియు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నాడు. అనంతరం భక్తుల కోలాటం లో అంగరంగ వైభవంగా స్వాములవారి కల్యాణ మహోత్సవం కనుల పండగ జరిగింది, ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సన్న బియ్యం పంపిణీ ని ప్రజలు వినియోగించుకోవాలి

ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్

గొల్లపల్లి ప్రభాతవార్త :



పేద ప్రజల సంక్షేమమే ఎజెండాగా నిరు పేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏ ఎం సి చైర్మన్ భీమ సంతోష్ పేర్కొన్నారు. మండలంలోని మల్లన్నపేట లో ఆదివారం సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి భీమ సంతోష్ ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ. దేశంలోనే సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, దేశ చరిత్రలోనే నిలిచిపోయే గొప్ప పథకం ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని అని అన్నారు. గతంలో ధనికులు సన్న బియ్యం తింటే, నిరుపేదలు మాత్రం దొడ్డు బియ్యం తినేవారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ మాజీ మంత్రిపై చుక్క గంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ..ప్రభుత్వ విప్ మాజీ మంత్రిపై చుక్క గంగారెడ్డి వ్యాఖ్యలు సరికాదని బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ అన్నారు. బుగ్గారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సుభాష్ బుగ్గారం గ్రామ పంచాయితీలో జరిగిన అవినీతినీ కాంగ్రెస్ పార్టీ సహించదని స్పష్టం చేశారు. బుగ్గారంలో సుభాష్ పత్రిక ప్రకటన విడుదల చేశారు సుభాష్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బుగ్గారం సర్పంచ్ అవినీతికి పాల్పపడ్డారని జిల్లా కలెక్టర్, లోకాయుక్త, విజిలెన్స్ అధికారులకు పిర్యాదులు చేసినప్పటికీ, అధికారులు ఉన్నతధికారులకు నివేదిక అందజేసినప్పటికి సర్పంచ్ కు స్థానిక అధికారులుకు పలు మార్లు టీ జే ఎస్ జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి ఇట్టి విషయంపై అధికారులకు నివేదికలను అందజేయగా పరిశీలించి అవినీతికి పాల్పడినట్లు రుజువైతే ఎంతటి వారైనా క్షమించేదిలేదని సుభాష్ ఉన్నతధికారులను విజ్ఞప్తి చేశారు. ఇందులో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి లను బాధ్యత వహించాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి మాట్లాడడాన్ని ఖండిస్తున్నామని సుభాష్ తెలిపారు. ప్రభుత్వ విప్, మాజీ మంత్రి లపై గంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని దోషులకు శిక్ష పడేలా కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని అన్నారు పదే పదే అధికారులను పాలకులు బాధ్యులుగా కొమ్ముకాస్తున్నరడం బుగ్గారం గ్రామానికి సేస్కరం కాదని ప్రజలు భావిస్తున్నారన్నారు మీ పని మీరు చేయండి అధికారుల పని అధికారులు చేస్తుంటారు అన్నారు.

## ధర్మారంలో ఆర్యవైశ్యులు మజ్జిగ పంపిణీ

ధర్మారం ప్రభాతవార్త:

ధర్మారం మండలంలో ఆదివారం రోజున శ్రీరామనవమిని పురస్కరించుకొని ధర్మారం మండలంలోని రామాలయనికి వచ్చే భక్తులకు దాహం తీర్చడానికి ధర్మారం మండల ఆర్యవైశ్య సోదరులు ఈ సందర్భంగా మజ్జిగ పంచడం జరిగింది. ఈ మజ్జిగ కార్యక్రమంలో ఆర్యవైశ్య సోదరులు మాజీ ధర్మపురి నరసింహ స్వామి దేవాలయ ధర్మకర్త జైన రాజమోళి, ఏఎంసీ డైరెక్టర్ ఎలగందుల అశోక్, ఈగ ప్రసాద్, జైన చందు, జైన ఈశ్వర్, గోలి కృష్ణమూర్తి, జైన కార్తీక్, గోలి రాజేశం, బొద్దుకూరి సత్యనారాయణ, ఓజ్జల వెంకన్న ఓజ్జల నాగరాజు, నల్ల మాస భూషణం, సిరిపురం హనుమాన్లు, వజన పల్లి శ్రీనివాస్, ముక్త రమేష్, బీరెల్లి రవి, కటకం శ్రీనువాస్, జొన్నల వంశీ, దీకొండ పండరి, బీరెల్లి వెంకటేశం, సిరిపురం సత్యం, యంసాని రమేష్ గుప్త, గణేష్ కాసం నాగ భూషణం, మరియు వాసవి క్లబ్ అధ్యక్షులు మల్యాల శ్రీనివాస్, సెక్రెటరీ గడ్డం శ్రీనివాస్, జిల్లా జాయింట్ సెక్రెటరీ కొల్లూరి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసి డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

ఎండపల్లి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ద్యావ మహిపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బూసా రపు భూమయ్య ,పార్టీ నాయకులు,,ప్రజల సమక్షంలో గుల్లకోట లోని రేషన్ షాప్ ల వద్ద సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు, కాగా సన్న బియ్యం అందుకుంటున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బూసారపు భూమయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ డ్యావ మహిపాల్ రెడ్డి, మాజి ఎంపిటిసి సభ్యులు గొల్లపల్లి మల్లేశం నాయకులు కార్యకర్తలు రేషన్ డీలర్లు గౌరు స్వర్ణలత ,పాలకుర్తి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం తిమ్మాపూర్ గ్రామ కమిటీ ఎన్నిక

చందుర్తి ఏప్రిల్ 6 ప్రభాతవార్త:



జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు మండల అధ్యక్షులు అమరబండ ప్రసాద్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పిట్టల అజయ్ ఉపాధ్యక్షులు నల్లపు దివాకర్, బొడ్డు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నాగెల్లి గణేష్, కోశాధికారిగా నందగిరి నరేష్, ముఖ్య సలహాదారుగా ఎడ్ల కిషన్, కార్యదర్శిగా అట్టేపల్లి సతీష్, గడి కొప్పుల మహేష్ ను ఎన్నుకున్నారు, కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పర్శరాములు మాట్లాడుతూ నూటికి 55 శాతం బీసీలు వున్నా ఇప్పటివరకు మంత్రిత్వ శాఖ లేదని బీసీలకు ఎమ్మెల్యే స్థానాలకు ప్రత్యేక రిజర్వేషన్ స్థానాలు ఇప్పటివరకు లేవని, చట్టసభల్లో బీసీలు ఉన్నప్పుడే విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తమ వాట తమకు దక్కే అవకాశాలు ఉంటాయన్నారు, బీసీలంతా ఎకతాటిపైకి వచ్చి బీసీల హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైరగోని గోపి గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, చందుర్తి మండలం మండల ప్రధాన కార్యదర్శి వనపర్తి సతీష్, మండల ముఖ్య సలహాదారు తిప్పని నర్సయ్య, సోషల్ మీడియా సభ్యులు సిలివేణి మల్లేశం, రామన్నపేట అధ్యక్షులు బాసూజీ వేణు, కార్యదర్శి బొరగాయ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ నిర్మాణానికి నిధుల మంజూరు పట్ల పాలాభిషేకం

చందుర్తి ఏప్రిల్ 6 ప్రభాతవార్త:



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు పట్ల ఆదివారం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు, 3 కోట్ల 40 లక్షల రూపాయలు సబ్ స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు కావడం లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం అవుతుందన్నారు, గ్రామంలో గృహ, వ్యవసాయ రంగాలకు విద్యుత్ అందించడానికి ఈ సబ్ స్టేషన్ ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు, గత కేసీఆర్ బీఆర్ఎస్ పాలనలో, "24 గంటల కరెంట్" పేరుతో రైతులను మభ్యపెడుతూ, కరెంట్ కోతల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు, అడగగానే విద్యుత్ సబ్స్టేషన్ మంజూరు చేసిన ప్రభుత్వ విప్ కు గ్రామ ప్రజలు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఏనగంటి శంకర్, లింగంపల్లి సత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ గసికంటి ప్రభాకర్ నాయకులు ల్యాండే తిరుపతి, సత్యం, పసుల ప్రణయ్, అజయ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య

చందుర్తి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:

రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మోసం చేస్తుందని, ఎన్నికలకు ముందు రైతాంగానికి ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెబుతూ కాలయాపన చేస్తుందని మండల రైతు సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య అన్నారు, మండల కేంద్రంలో రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆర్థిక తోడ్పాటు, పంటల బీమా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలో దాదాపు 450 పైచిలుకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ కాలేదు అన్నారు. అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తో పాటు, 500 రూపాయల బోనస్ అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సంటి బాబురావు, నాయకులు నల్మాస్ రవీందర్ రెడ్డి, కొమ్ము శంకర్, దమ్మ ఆనంద్, రమేష్ రావు, లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ రామ నవమి సందర్భంగా మాజీ మంత్రి జి. రాజేశం గౌడ్ ప్రత్యేక పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి జి. రాజేశం గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి తన నివాసంలో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం మరియు ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేశం గౌడ్ తన కుటుంబంతో పాల్గొని, ఆధ్యాత్మిక వాతావరణంలో పూజలు జరిపారు. శ్రీ రామచంద్రుని ఆశీస్సుల కోసం ప్రార్థనలు చేస్తూ ఈ వేడుకలు సాంప్రదాయబద్ధంగా జరిగాయి.ఈ సందర్భంగా జి. రాజేశం గౌడ్ మాట్లాడుతూ, "శ్రీ రామ నవమి మనందరికీ శాంతి, సౌభాగ్యం మరియు ధర్మబద్ధ జీవనాన్ని ప్రసాదిస్తుందన్నారు.

## రాములవారి కళ్యాణానికి పుస్తెలు, మట్టేలు అందజేసిన యూత్ సభ్యులు

బీర్పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు కళ్యాణంలో భాగంగా తుంగుర్ గ్రామంలోని జై గణేష్ యూత్ సభ్యులు స్వామి వారి కళ్యాణార్థం పుస్తెలు, మట్టెలు అందజేసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా జై కేంద్రంలో మాట్లాడుతూ శ్రీ సీతారాముల కళ్యాణం లో భాగంగా సేవలో పాలు పంచుకోవడం తమ అదృష్టమని గతంలో కూడా పలు సేవా కార్యక్రమంలో పాల్గొన్నమని స్వామివారి కృప కటాక్షాలతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు పాల్గొంటామని తెలియజేశారు. రాములోరి కళ్యాణానికి పుస్తెల మట్టెలో అందజేసిన యూత్ సభ్యులను తుంగూరు గ్రామ ప్రజలు మాజీ ప్రజాప్రతినిధులు హనుమాన్ దీక్ష పరులు సన్మానించి అభినందించారు.

## గ్రూప్ వన్ ర్యాంకర్ అపూర్వకు ఘనంగా సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాలలో రాష్ట్రస్థాయి 15వ ర్యాంకు, మల్టీ జోన్ 1లో ఏడవ ర్యాంకు సాధించిన మంద అపూర్వకు స్థానిక కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. మంద అపూర్వ 2022 యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ లో ఆల్ ఇండియాలో 646 ర్యాంకు సాధించి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా లో అసిస్టెంట్ డైరెక్టర్ గా మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ శాఖలో ప్రస్తుతం ముంబైలో పని చేస్తున్నారు. అపూర్వ బీటెక్ సివిల్ ఇంజనీరింగ్, ఎంటెక్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ ను ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తిచేశారు. హనుమకొండకు చెందిన అపూర్వ కు ఆదర్శం వారి తల్లిదండ్రులు. తండ్రి ఆచార్య మంద అశోక్ కుమార్ కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగంలో పనిచేసే పదవి విరమణ పొందారు. తల్లి రజని దేవి హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్య పూర్‌లో ప్రైమరీ స్కూల్ హెచ్ఎంగా పనిచేస్తున్నారు. అపూర్వకు ఇద్దరు అన్నయ్యలు ఉన్నారు. పెద్ద అన్నయ్య అరుణ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా అమెరికా లోని కాలిఫోర్నియాలో పనిచేస్తున్నారు. రెండో అన్నయ్య ప్రముఖ ఫార్మసీ కంపెనీకి డైరెక్టర్‌గా మహారాష్ట్ర రాష్ట్రంలోని పూనే లో పనిచేస్తున్నాడు. ఇటీవల మంద అపూర్వ కు బి. రఘు కార్తీక్‌తో వివాహం జరిగింది. రఘు కార్తీక్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లాలో శ్రీవెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థలకు మేనేజింగ్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గుజ్జుల వసంత మహేందర్‌తో పాటు స్థానిక పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## బి.టి. రణదివే ఆశయాలు కొనసాగిద్దాం

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

కార్మిక ఉద్యమ నాయకులు సిఐటియు అఖిల భారత వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బిటి రణదివే 35వ వర్ధంతి జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం సిఐటియు జిల్లా కోకన్వీనర్ కోమటి చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ బి. టి. రణదివే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, మాట్లాడుతూ కార్మిక ఉద్యమ నాయకులు ,సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు 1970లో మొట్ట మొదటి అధ్యక్షులుగా పనిచేశారని ,భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు మొదట టెక్స్టైల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, తర్వాత రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించారన్నారు. 1928లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు అయ్యారని నాటి నుండి ఏఐటీయూసీ నాయకులుగా 1969 వరకు క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. కామ్రేడ్ బి టి రణదివే కి ఇచ్చే నిజమైన నివాళి మార్క్సిజం లేని నిజం మార్గంలో కార్మిక వర్గ రాజ్య స్థాపన కోసం పనిచేయడమే కార్మిక వర్గాన్ని ఐక్యంగా నిలబెట్టడమే కార్మిక వర్గాన్ని ఒక వర్గం గా ఐక్యం చేయడమే కామ్రేడ్ బి టి రణదివే కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బచ్చల వినోద్, మహ్మద్, సాగర్, భుపెల్లి రాజేష్, శివ, హరి, లక్ష్మణ్, నరేష్, గంగా స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్సవంలో మేయర్

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త



ఆదివారం శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ బట్టల బజార్ లోని శ్రీ వెంకటేశ్వర ఆలయం శ్రీ రామ లింగేశ్వర ఆలయం లో ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ సమీపం లో బంగారు వర్తక సంఘం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం లో శివ నగర్ లోని సీతారామ చంద్ర స్వామి ఆలయం లో రంగశాయి పేట లోని రామాలయం లేబర్ కాలనీ తో పాటు చార్ బౌలి ప్రాంతాలలో నిర్వహించిన సీతారామ కళ్యాణ మహోత్సవాల లో వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు గందే కల్పన, గుండు చందన పూర్ణ చందర్, ఆలయ అర్చకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నడికుడా లో ఘనంగా సీతారాముల కళ్యాణం

నడికూడ, ఏప్రిల్ 6,ప్రభాతవార్త :

శ్రీరామనవమి సందర్భంగా నడికూడ మండల కేంద్రంలో భక్తాంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామంలోని పలువురు దంపతులుగా హాజరై పట్టువస్త్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అన్నప్రసాద కార్యక్రమం.....కళ్యాణ మహోత్సవ వేడుకలు అనంతరం ఆలయ ప్రాంగణంలో పాత గ్రామపంచాయతీ సమీప గల వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కెట్‌కమిటీ సూపర్‌వైజర్‌పై దాడిపట్ల పోలీసులకు ఫిర్యాదు

జనగామ టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :

అకారణంగా దుర్భాషలాడిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లుతున్న బాధితుడిపై దాడికి పాల్పడిన సంఘటన నెలకొంది. ఆదివారం బాధితుడు జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ సూపర్‌వైజర్ వంగాల నాగార్జున పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నాడని, శనివారం సాయంత్రము పులి సతీష్ అని చెప్పు ఫోన్ చేసి తన నోటికి వచ్చినట్లుగా దుర్భాషలాడడంతో ఈవిషయమై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేసేందుకు వెళ్తుండగా మార్గమధ్యలో హీరో హోండా ఫ్యాషన్ ప్లస్‌బైక్‌పై ఇద్దరు వచ్చి తనను చావల బజార్ సులబ్ కాంప్లెక్స్ దగ్గర అడ్డుకొని నోటికి వచ్చిన బూతులు తిడుతూ దాడిచేసి కొట్టడం జరిగిందని తెలిపారు. కాగా, మా ఆఫీసులో పనిచేసే డాటా ఎంట్రీ ఆపరేటర్ అయిన పి. శ్యామ్, అతని తమ్ముడు పి సతీష్ అను ఇద్దరిమీద బాధితుడు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తుంగూరు రామ్ సేన యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం

సామాజిక సేవలో పోటీపడుతున్న యువత

బీర్పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని తుంగూరు గ్రామంలో శ్రీ హనుమాన్ ఆలయంలో సీతారాముల కళ్యాణం, అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణం కమనీయం శ్రీరామచంద్రుని వైభోగం చూడటానికి కనులవిందుగా సాగింది. గ్రామ గ్రామమంతా శ్రీరామచంద్రుని నామస్మరనలో తో మార్మోగింది. కళ్యాణ వేడుకలలో తుంగూరు యువత పోటీపడి సామాజిక సేవలో పాలుపంచుకున్నారు. సీతారాముల కల్యాణానికి విచ్చేసినటువంటి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాలను అందజేయడానికి రామ్ సేన యూత్ వారు ఐక్యంగా ముందుకు వచ్చి యూత్ సభ్యులు అంతా భగవంతుని సేవలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో అందరూ కలిసి కళ్యాణానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదాలు అందజేయడానికి ముందుకు వచ్చి అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక సేవలో పోటీపడి ముందుకు వచ్చిన రామ్ సేన యూత్ వారిని హనుమాన్ దీక్ష పరులు తుంగూరు గ్రామ ప్రజలు యువత మాజీ ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా రామ్ సేన యూత్ వారు మాట్లాడుతూ సామాజిక సేవలో తాము ఎల్లప్పుడూ ముందు ఉంటామని తమ కష్టార్జితంలో తలో కొంత సేకరించుకొని సామాజిక సేవ కార్యక్రమంలో పాలుపంచుకుంటామని ఇకనుండి గ్రామంలో ఎలాంటి దైవకార్యం జరిగినా ఏదైనా ప్రజాసేవ కార్యక్రమంలో యూత్ అంతా ఐక్యంగా ప్రతినెల సామాజిక సేవల కోసం కొంత మొత్తం జమ చేసుకుంటున్నామని తెలిపారు. ఈరోజు శ్రీ సీతారాముల కళ్యాణం లో పాలుపంచుకోవడం తమ అదృష్టమని తమ యూత్ పేరే రామ్ సేన యూత్ అని అటువంటి రాముని కళ్యాణం లో భాగస్వామ్యం అయి అన్న ప్రసాద కార్యక్రమాలు, ఏర్పాటు చేయటం తమ పూర్వజన్మ సుకృతం అని ఆ శ్రీరామచంద్రుని ఆశీర్వాదంతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమంలో పాలుపంచుకుంటామని భగవంతుని కృప వలనే ఈరోజు సేవా కార్యక్రమంలో పాలుపంచుకుంటమని తమకు సహకరించినటువంటి గ్రామ పెద్దలకు హనుమాన్ దీక్ష పరులకు గురు స్వాములకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కన్నుల పండుగగా కోదండరాముని కళ్యాణం

ప్రభాత వార్త. ఖిలా వరంగల్ .



ఆదివారం సత్య సాయి నగర్ లోని పోచమ్మ దేవాలయ ఆవరణలో పోచమ్మ దేవాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా కోదండరాముని కళ్యాణం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో గుర్రపు రవిచందర్, రాధిక మరియు పిన్నింటి రాజేశ్వర రావు, సులోచన దంపతులు పీటలపై కూర్చొని కళ్యాణం జరిపించడం జరిగింది. శ్రీ సీతారాముల వారి కళ్యాణం లో పోసే ముత్యాల తలంబ్రాలను కక్కెర్ల సంతోష్ గౌడ్, సరిత. దంపతులు మరియు కస్తూరి సతీష్, సింధుజ. బానోతు సునీల్ నాయక్, పబిత దంపతులు శాస్త్రోక్తంగా మేళ తాళాలతో కళ్యాణ మండపానికి తీసుకురావడం జరిగింది. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని సత్యసాయి నగర్ కాలనీ అధ్యక్షులు అనుమాస రాంబాబు మాట్లాడుతూ కోదండ రాముని జీవితం ఎన్నో త్యాగాలకు, పరిపాలన దక్షతకు,ప్రతిరూపమని సీతారాముల బంధం అజరామరమైనదని, లోక కళ్యాణం కారకం సీతారాముల కళ్యాణం. అని జన్మ పరంగా వచ్చే మలిన ఖర్మలు ఈ సందర్భంగా తొలిగిపోయే అవకాశం ఉంటుందనే నమ్మకం భక్తుల్లో ఉంటుందని తెలిపారు. ప్రతి వ్యక్తి భక్తి మార్గంలో నడవాలని, సీతా రాముల ఆశీర్వాదంతో ప్రతి ఇంటిలో శాంతి,సౌభాగ్యం కలగాలని,సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కళ్యాణ మహోత్సవం లో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి తరిగల శ్రీధర్ రావు కోశాధికారి నాగ బండి శ్రీనివాస్ గుప్తా మరియు కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు కళ్యాణ అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.

## వీర్నపల్లిలో భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వీర్నపల్లి ప్రభాత వార్త //



వీర్నపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజు భాజపా మండల శాఖ అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో పార్టీ జండా ఆవిష్కరణ చేసి భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మాడుగుల లింబాద్రి, బండారి మహేష్, బానోత్ తిరుపతి నాయక్,భట్టు పిర్యా, మాలోత్ ప్రకాష్ నాయక్, బానోత్ శ్రీనివాస్ నాయక్, బోడ వెంకటి,అబ్బానవేణి తిరుపతి,భాస్కర్ మండల పదాధికారులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## సీతా రాముల దీవేనలు ప్రజలందరి పై ఉండాలి

ఇల్లంతకుంట, ప్రభాతవాత్తం



రామోజీపేట గ్రామంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ రామ కల్యాణ మహోత్సవానికి నియోజకవర్గం ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదివారం పాల్గొన్నారు. శ్రీ సీతరాముల కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. స్వామి వారి ఆశీర్వచనం తీసుకున్నారు. ఆలయంలో ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి ప్రసాదాన్ని ఆలయ అర్చకులు అందజేశారు. ఆలయ చరిత్రను అర్చకులు శ్రీ రుక్మభట్ల సీతరామశర్మ వివరించారు. ఆలయం యొక్క ఆవిర్భావం, యొక్క ప్రముఖ్యతలను, విశిష్ఠతలను వివరించారు.ఆలయంలో పెద్ద ఎత్తున భక్తులు వస్తున్నారని, వారి దాహార్తిని తీర్చేందుకు తక్షనమే బోరు వేసి, మోటర్ బిగించాలని ఆదేశించారు. అదే విధంగా ట్యాంక్ నిర్మాణం, సేద తిరేందుకు షెడ్లు, రూం ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గం ప్రజలకు, మండల ప్రజలకు ఆ సీతరామచంద్ర స్వామి అనుగ్రహం, ఆశీస్సులు ఎప్పటికి ఉండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రసాద్, డైరెక్టర్లు, మండల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యక్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామ కళ్యాణం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల పట్టణంలోని పలు ఆలయాలలో సీతారామ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. పోస్ట్ ఆఫీస్ శ్రీరామ ఆలయంలో పోకల వేణు ఆధ్వర్యంలో ఘనంగా సీతారామ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. నెహ్రు నగర్ హనుమాన్ ఆలయం, వైశ్య భవన్, విశ్వనాథ ఆలయం, పాత హనుమాన్ ఆలయం, సీతారామ కళ్యాణం ఘనంగా నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం..

ముస్తాబాద్ ఏప్రిల్ 06 ప్రభాత వార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా : ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామం లో ఆదివారం రోజున పోతుగల్ రామాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవంలో భాగంగా ఉదయం స్వామివారికి అభిషేకం,ఎదుర్కోళ్లు నిర్వహించారు.స్వామివారికి పట్టు వస్త్రాలు.తలంబ్రాలను ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకొచ్చారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చ్లు, బాజా బజంత్రీలతో రామచంద్రస్వామి కళ్యాణం జరిపించారు. భక్త అధిక సంఖ్యలో పాల్గొని ఓడి బియ్యం సమర్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మండల ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీ నాయకులు పాల్గొని దేవుని ప్రార్థించారు.

## వీర్నపల్లి మండల రాములోరి కల్యాణనికి భాజపా పెద్దలు

వీర్నపల్లి ప్రభాత వార్త //



మండల కేంద్రంలో ఆదివారం రోజు శ్రీరామ నవమి పండుగ సందర్భంగా శ్రీ సీత రామస్వామి కల్యాణ మహోత్సవనికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, మాజీ (ఎమ్మెల్యే) మంత్రి సుద్దాల దేవయ్య,బిజెవైఎం జిల్లా అధ్యక్షులు రాజిరెడ్డి సీత రాముల కల్యాణనికి హాజరైన పెద్దలను ఆలయ కమిటీ అధ్యక్షులు గరిపెల్లి దేవరాజు ఆధ్వర్యంలో అర్చకులు కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఘనస్వాగతం పలికి శాలువాతో సన్మానించారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని మండలం పాడిపంటలతో విలసిల్లాలని సీత రాముల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో లక్పతి నాయక్, నాగరాజు, భట్టు పిర్యా, మాలోత్ ప్రకాష్ నాయక్, బానోత్ తిరుపతి, పెద్దరాజు, బోడ వెంకటి, పోతరం నరేష్ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,ప్రజలు మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు

## బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది తర్వాత 42 వార్డులో జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 68 వ బూత్ లో సంకినేని జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడంతోనే దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడు పర్యాయాలుగా అవినీతి లేకుండా దేశంలో పాలన కొనసాగిస్తున్నారు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ ల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ఒక సంవత్సర కాలంలోనే అన్ని వర్గాల ప్రజలలో వ్యతిరేకత వచ్చిందని రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుంది అన్నారు.బోర రమేష్ , గన్నోజు భరత్ ,కృష్ణ, శీలం శ్రీనివాస్ , గుండెపురి శివ, పిట్టల వెంకన్న ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ప్రభాతవాత్తం



డలములోని రామోజీపేట లో జరిగిన సీతారామ కళ్యాణ ఉత్సవములో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదివారం పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం చైత్ర శుక్ల నవమి నాడు, అంటే శ్రీరామ నవమి రోజున ఈ కళ్యాణం జరుపుకుంటారని అన్నారు.మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలా ఆభగవుంతున్ని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వేణు, సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, నాయకులు జితేందర్ గౌడ్,అనిల్ కుమార్,తిరుపతి, శ్రీనివాస్, బాలరాజు పాల్గొన్నారు.

## సీత రాముల కల్యాణ ఊరేగింపులోప ఎం సి వైస్ చెర్మన్

వీర్నపల్లి ప్రభాత వార్త //



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో ఆదివారం రోజు శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని జరిగిన సిత రామస్వామి కల్యాణ మహోత్సవ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ లెంకల లక్ష్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెడతానపెల్లి చంద్రమోళి పాల్గొన్నారు ఈ సందర్భంగా మండల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సంవత్సరం విస్తరమైన వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ శ్రీరామ నవమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఆకుల జయంత్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ఎన్నికలలో నూతన అధ్యక్షుడిగా ఆకుల జయంత్ గెలుపొందారు. ఉపాధ్యక్షుడిగా బొడ్డు పరశురాములు, ప్రధాన కార్యదర్శిగా ఆడెపు మహేందర్, సహాయ కార్యదర్శిగా కంకణాల శ్రీనివాస్, కోశాధికారిగా వంకాయల శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా చౌటపల్లి వెంకటేష్, బుస్స రామనాథం, దుమాల రాము, జంగిలి రాజు, ముంద్రాయి శ్రీనివాస్, పి వేణు కుమారులు గెలుపొందారు. గెలుపొందిన వారికి ఎన్నికల అధికారులు తడుక విశ్వనాథం, కరుణాల భద్రచలం, టీవీ నారయణ లు నియామక పత్రాలు అందజేశారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

